- కనులపండువగా సింగోటం లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు
- అంగరంగ వైభవంగా లక్ష్మీనృసింహ స్వామి తేరు ఉత్సవం,
- వేలాదిగా తరలివచ్చిన భక్తజన సందోహం.. కిక్కిరిసినప్రాంగణం,
- రథోత్సవంలో కొల్లాపూర్ సంస్థానాధిసులు సురభి ఆదిత్య లక్ష్మణరావు
- రథాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు


మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 18 జనవరి 2025 పేజీలు 8


# సింగోటం జాతర
# రథోత్సవం.. రమణీయం



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని సింగోటం లక్ష్మీనృసింహ స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఉత్సవంలో లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత భక్తిమయంగా జరగడం విశేషం. స్వామివారి పూజలు ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. రథోత్సవాన్ని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. జాతర ప్రాంగణం భక్తజనసందోహంతో కిక్కిరిసిపోయింది. తేరును లాగేందుకు భక్తులు పోటీపడగా, రథాన్ని లాగినవారు గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని భక్తులు మార్మోగించారు. పూజా కార్యక్రమాలు, భక్తి పారవశ్యంతో జాతర సందడిగా సాగింది.



2లో

### భూ సమస్యలను పరిష్కరించుకుందాం
## గ్రామాభివృద్ధికి పాటుపడదాం

- ధరణి పోర్టల్తో అర్హులైన రైతులకు అన్యాయం
- నేడు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతితో ప్రతి ఒక్కరికి న్యాయం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గ్రామాలలో నెలకొన్న భూ సమస్యలన్నింటిని పరిష్కరించుకుందామని రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి నేడు భూభారతి రూపొందించిందని సమస్యలున్న ప్రతి ఒక్కరు స్థానిక తహసిల్దార్ కార్యాలయాలకు వెళ్లి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు ఖిల్లా ఘణపురం మండలం ఎన్కి తండాలో శుక్రవారం నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శుక్రవారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు 40 వేల కోట్ల రూపాయల ఖర్చుతో చేపట్టిన మిషన్ భగీరథ పనుల ద్వారా గ్రామాలలో ఇప్పటికీ తాగునీటి సమస్యలు ఉన్నాయని

మిగతా 2లో





### నియోజకవర్గ రైతులు
## అధైర్య పడొద్దు అండగా ఉంటాం

- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ
- తుంగభద్ర డ్యాం సాగునీటి విడుదలతో ఆర్డీఎస్ కాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే విజయుడు

**ఐజ మేజర్ న్యూస్ :** తుంగభద్ర డ్యామ్ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకు,తెలంగాణ రాష్ట్రం కు రావాల్సిన సాగునీటినీ రెండు రోజుల క్రితం విడుదల చేయడంతో నేడు ఐజ మండల పరిధిలోని నౌరోజి క్యాంపు 18వ కాలువ కు సాగునీరు చేరుకున్నది. దీంతో ఎమ్మెల్యే విజయుడు, ఆర్డీఎస్ డీఈఈ సచ్చింద్రనాథ్ సేథ్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గం లోని రైతులు ఆర్డీఎస్ మరియు తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగు చేస్తున్న పంటలు (రెండో పంట) సాగునీరు లేక ఎండిపోతుండడంతో నియోజకవర్గ రైతులు సమస్యను ఎమ్మెల్యే ఎమ్మెల్సీ దృష్టికి తీసుకొని వచ్చారు.దీంతో తెలంగాణ ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మరియు టీబీ డ్యాం అధికారులు, ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ శాఖ అధికారుల సమన్వయంతో అల్లంపూర్ నియోజకవర్గం రైతుల సాగునీటి సమస్యను వారికి వివరించి ఏపీకి రావాల్సిన 2.5 టీఎంసీలతో పాటు తెలంగాణకు ప్రస్తుతం 1 టీఎంసీ సాగునీటిని విడుదల చేయించడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా సకాలంలో సాగునీటిని పంపిణీ చేయించిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, ఏపీ ఇరిగేషన్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.





మిగతా 2లో

# కాంగ్రెస్ ప్రభుత్వంలో
# పట్టణాభివృద్ధికి పెద్దపీట

- 4,80 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టణాభివృద్ధికి పెద్ద పీట వేయడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని వివిధ వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీ, వివిధ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకు భూమి పూజ చేసి ఎమ్మెల్యే పనులు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి ఎం ఎఫ్ టి నిధుల నుండి 89 లక్షలు, ఎస్డిఎఫ్ నిధుల నుండి ఒక కోటి 17 లక్షలు, జనరల్ ఫండ్ నుండి రెండు కోట్ల 80 లక్షలు నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు, దాదాపు నాలుగు కోట్ల 80 లక్షలు పట్టణ అభివృద్ధికి కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు, కల్వకుర్తి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనులు ప్రారంభించినట్లు తెలిపారు, అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు, ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి తూచా తప్పకుండా పాటిస్తూ అమలు చేస్తున్నామని తెలిపారు, ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు, అదేవిధంగా పట్టణంలోని పలు కూడలిలలో ఏర్పాటుచేసిన సిగ్నల్స్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు, ప్రమాదాల నివారణకు సిగ్నల్స్ ఎంతో దోదపడతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు, అనంతరం పురపాలక సంఘ కార్యాలయంలో ముస్లిం పరమ పద వాహనాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం,



మిగతా 2లో

## గ్రామాభివృద్ధికి పాటుపడదాం

(మొదటి పేజీ తరువాయి)

నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు నియోజకవర్గంలో తాగునీటి సమస్యల పరిష్కారం కోసం నేటికీ మూడు కోట్ల రూపాయల సొంత నిధులు ఖర్చు చేశానని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఎనికి తాండాలో కొంతమంది రైతుల భూములను ధరణి లో ఉన్న లొసుగులను ఉపయోగించుకొని కొందరు' దళారులు సొంతం చేసుకుని ప్రభుత్వ డబ్బులను స్వాహా చేస్తున్నారని అలాంటి వారిపై చట్టపరమైన విచారణ చేపట్టి నిజమైన లబ్ధిదారులకు చెల్లింపులు చేస్తామని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు నేటి ఇందిరమ్మ రాజ్యంలో అవినీతికి పాల్పడే వారిని తన్ని తరిమేయాలని ఎవరూ కూడా మీ మీ పనులు చేయించుకునేందుకు లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా నేను కాంగ్రెస్ ఎంపీగా మల్లు రవి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గ్రామస్థాయిలోనూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులే ప్రజా ప్రతినిధులు అయితే అభివృద్ధి తొలి తెగ దిన జరుగుతుందని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటయ్య, మాజీ ఎంపిటిసి సభ్యురాలు విజయలక్ష్మి, వెంకట్రావు, నాయకులు సాయిచరణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్,ప్రకాష్, క్యామరాజు విజయ్ కుమార్ రాజు నాయక్ ఆర్య నాయక్ మండల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టణాభివృద్ధికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్ మహమ్మద్ షేక్, కౌన్సిలర్లు గోరటి శ్రీను, ఎజాస్, చందన శ్రీధర్ రెడ్డి, సూర్య ప్రకాష్ రావు, సౌజన్య జనార్దన్ రెడ్డి, బాలు నాయక్, చైతన్య కిషోర్ రెడ్డి, భోజిరెడ్డి, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్, రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, హనుమ నాయక్, షాన్ వాజ్ ఖాన్, సంతు యాదవ్, రమ కాంత్ రెడ్డి, మక్బూల్, తహరలి, జమ్మల శ్రీకాంత్, పాండురంగారెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, గోపాల్, ఆరిఫ్, బొమ్మఆంజనేయులు, ఉన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మొగల్ మడ్క ఉపకేంద్రంలో 33/11 కే వి మరమ్మత్తు కారణంగా 33/11కేవీ మొగల్ మడ్క సబ్ స్టేషన్ పరిధిలోని అన్నసాగర్, నర్సాపూర్, విఠలాపూర్, గడప ,మొగల్ మడ్కా గ్రామాలకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని దామరగిద్ద మండల ఏఈ అనిల్ కుమార్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

## ఆటో బోల్తాపడి ఒకరు మృతి పలువురికి గాయాలు





**మక్తల్ మేజర్‌న్యూస్:** నారాయణపేట రోడ్డు లోని ఉప్పరపల్లి గ్రామ స్టేజి దగ్గర్లో ఆటో బోల్తా పడి ఒకరు చనిపోగా పలువురుకి గాయాల పాలయ్యారు. మక్తల్ నుండి లింగంపల్లి గ్రామంలోని వివాహ శుభకార్యానికి వెళుతుండగా ఆటో అదుపుతప్పి రోడ్డుపక్కల పల్టీ కొట్టడంతో 9 మందికి గాయాలు కాగా వారందరిని మక్తల్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వారిలో మక్తల్ పట్టణానికి చెందిన శారద 35 సం అనే మహిళ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయింది ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## రేషన్ కార్డుకు దరఖాస్తుల స్వీకరణ



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు సంజీవయ్య కాలనీలో శుక్రవారం రేషన్ కార్డులకు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డులకు నోచుకోలేని పేద ,మధ్య తరగతి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ రేషన్ కార్డు ఇవ్వాలన్న సంకల్పంతో ముందుకు వచ్చిందని అన్నారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశం మేరకు ప్రజాపాలనలో రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి తప్పిదాలకు తావు ఇవ్వకుండా నిజమైన లబ్ధిదారులను సర్వే ద్వారా గుర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎమ్ మల్లిఖార్జున్, సత్యనారాయణ, తైసిన్, శివప్రసాద్, రాజు పాల్గొన్నారు.

# కడుపు కాలినోడే మేధావి అవుతాడు : మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ గౌడ్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** డబ్బున్నోడు ఏసీల్లో హాయిగా గడిపే వాళ్ళు మేధావులు కాలేరని కడుపు కాలినోడే మేధావి అవుతాడని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలం ల్యాబ్ లో డ్రీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కలాం డైరీ విద్యా వారధి సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ,కడుపు కాలినోడికి కసి ఉంటుందని ఏదో ఒకటి చేయాలన్న తపనతో అనుకున్నది సాధిస్తారని ఆయన అన్నారు .పేదోళ్లమని బాధపడాల్సిన అవసరం లేదని పేదోడే గొప్పోడు అవుతాడని మున్సిపల్ చైర్మన్ అన్నారు. సొంత ఇంటి పైనే సైన్స్ లాబ్ ను ఏర్పాటు చేసి ఎంతమంది విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి కలిగిస్తున్న శ్రీధర్ ను మున్సిపల్ చైర్మన్ అభినందించారు. మంచి కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. రవి ప్రకాష్ మేరెడ్డి లాంటి వ్యక్తులు విదేశాల్లో ఎన్నో అవకాశాలు ఉన్నప్పటికీ స్వదేశంలో విద్యార్థుల కోసంఏదో ఒకటి చేయాలన్న తపనతో సహకారం అందించడం గొప్ప విషయం అన్నారు. అబ్దుల్ కలాం లాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో ముందుకె ళ్లాలని మున్సిపల్ చైర్మన్ పిలుపునిచ్చారు. ఎన్నారై రవి ప్రకాష్ మాట్లాడుతూ ,అమెరికాలో ఉన్న భారతీయుల సహకారంతోనేతాను ఈ కార్యక్రమాలను నిర్వహించగలుగుతున్నానని అన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు ఎన్నారైల సహకారంతో విద్యార్థుల చదువులు ఆగిపోకుండా తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు తెలిపారు కలాం డైరీ విద్యా వారధి కార్యక్రమాలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహద పడుతున్నాయని అన్నారు. 51 పాఠశాలలో కొనసాగుతున్న ఈ కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు .కలాం ల్యాబ్ వ్యవస్థాపకులు టిఎన్ శ్రీధర్ మాట్లాడుతూ ,కలాం ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళడమే తమ ఆశయమన్నారు. ఆదర్శ భావాలు కలిగిన ఉపాధ్యాయుల సహకారంతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించగలుగుత ున్నామన్నారు. విద్యార్థులు కలాం డైరీ ప్రవేశపెట్టడం ద్వారా తమలో వచ్చిన మార్పును వివరించారు. వివిధ పాఠశాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు విద్యా వారధి కార్యక్రమం ప్రయోజనకరంగా ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కలం ల్యాబ్ అధ్యక్షులు జనార్ధన్ ప్రముఖ పర్యావరణ ప్రచారకర్త సురేష్ గుప్తా, విశ్రాంత ఆచార్యులు వెంకటేశ్వర్లు ,ఉపాధ్యక్షులు కరుణాకర్ గౌడ్ ,యువ జాగృతి ఫౌండేషన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ శ్రీకాంత్ ,అల్వాల కలాం ల్యాబ్ ప్రచార కార్యదర్శి గుముడాల చక్రవర్తి గౌడ్. కలాం డ్రీం ఫౌండేషన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ ,విశ్రాంత విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ ,పర్యావరణ ప్రచార కార్యకర్త సురేష్ గుప్తాలను ఘనంగా సన్మానించారు.

# జడ్చర్ల వంద పడకల ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచండి

- బాదేపల్లిలోని పాత ఆసుపత్రిని ట్రామా కేర్ సెంటర్ గా మార్చండి
- బాలానగర్ 30 పడకల ఆసుపత్రిలో సిబ్బందిని నియమించండి
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వినతి



**జడ్చర్ల, మేజర్ న్యూస్:** జడ్చర్ల లోని వంద పడకల ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలని, రోగులకు మరింత మెరుగైన సేవలను అందించడానికి కావలసిన ఏర్పాట్లను చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ లో దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజా ప్రతినిధులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ.. జడ్చర్ల లోని వంద పడకల ఆసుపత్రిలో సౌకర్యాలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆస్పత్రిలో డాక్టర్లు ఇతర సిబ్బంది సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. వంద పడకలకు సరిపడే వైద్యులు అందుబాటులో లేరని వైద్యుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా ఇతర సిబ్బంది ఖాళీలు చాలా ఉన్నాయని వాటిని కూడా భర్తీ చేసి రోగులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. బాలానగర్ లోని 30 పడకల ఆసుపత్రికి అవసరమైనటువంటి ఉద్యోగులను భర్తీ చేయాలని ఇతర సౌకర్యాలను మెరుగుపరచాలని అనిరుద్ కోరారు. బాదేపల్లి లోని పాత ఆసుపత్రిని ట్రామా కేర్ సెంటర్ గా మార్చాలని దీనికి సంబంధించినటువంటి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని కోరారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న అంబులెన్స్ స్థానాలలో కొత్త అంబులెన్స్ లను ఏర్పాటు చేయాలని కోరారు. క్రిటికల్ కేర్ యూనిట్ ను 100 పడకల ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని కోరారు. జడ్చర్ల కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో అదనపు పడకలను చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంగా వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రిని దామోదర్ రాజనర్సింహ ను కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ జడ్చర్లలో వైద్య సదుపాయాలను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తో పాటుగా ఉమ్మడి జిల్లాకు చెందిన ఇతర శాసనసభ్యులు రాజేష్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీహరి లతో పాటు రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ టీ జి ఎం ఐ డి సి ఎండి హేమంత్, ఉమ్మడి జిల్లా డీఎంహెచ్వో లు, డిజిహెచ్ లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

టీబీ డ్యాం నుండి సాగునీరు విడుదల కావడంతో శుక్రవారం నాటికి మండలంలోని 18వ డిస్ట్రిబ్యూటర్ కాలువ నౌరోజి క్యాంపు వరకు సాగునీరు చేరుకున్నది. రైతులు ఎవరు అధైర్య పడొద్దని. అలంపూర్ నియోజకవర్గం రైతాంగం కోసం నిరంతరం పనిచేస్తానని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. అనంతరం ఆర్డీఎస్ అధికారులతో కలిసి సాగునీటి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సకాలంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక ప్రభుత్వాలతో మాట్లాడి సాగునీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ కృషికి అల్లంపూర్ నియోజకవర్గం ప్రజలు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎస్ ఏ.ఈ రామదాసు గోవర్ధన్ రెడ్డి హేమంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి,మాజీ టెంపుల్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, తిమ్మారెడ్డి, రవిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి,ముండ్ల దీన్నే తిమ్మారెడ్డి,భార్గవ్ యాదవ్, భాస్కర్ రెడ్డి,సర్వేష్ రెడ్డి,మని యాదవ్ దొండే భార్గవ్ యాదవ్, వెంకటేష్, పరుశరామ్, బషీర్, సాయి చరణ్ రెడ్డి,గజేందర్ రెడ్డి,సతీష్ రెడ్డి,లడ్డు యాదవ్, మబీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగోటం జాతర రథోత్సవం.. రమణీయం

(మొదటి పేజీ తరువాయి)



అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పూజలు చేసి రథాన్ని లాగారు. వేలాది భక్త జనసందోహం మధ్య రథచక్రాలు కదిలాయి. లక్ష్మీదేవమ్మ గుట్ట వద్ద ఉన్న శమీ వృక్షం చుట్టూ ప్రదక్షిణ చేసిన తర్వాత రథాన్ని తిరిగి యథా స్థానం వరకు లాగారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలి రావడంతో జాతర ప్రాంగణం కిక్కిరిసింది. భక్తులతో తినుబండారాలు, గాజులు, చెరుకు గడల దుకాణాలు కిటకిటలాడాయి. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో రైతాంగం సంతోషంగా, లాభసాటిగా సాగు చేయాలని, తెలంగాణ రాష్ట్రం ప్రపంచ స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు ఉండాలని స్వామివారి కృప కటాక్షం రాష్ట్రంపై చూపాలని,ప్రభుత్వానికి ప్రజలకు మంచి జరగాలని స్వామి వారిని కోరుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. రథోత్సవం అనేది ఒక భక్తి సంప్రదాయంగా విశేషమైన ఉత్సవం బ్రహ్మోత్సవాల్లో అతి ముఖ్యమైన ఘట్టం రథోత్సవం అని, స్వామివారి ఊరేగింపు కన్నుల పండుగ సాగిందని భక్తులు ఆనందంగా రథాన్ని లాగేందుకు పోటీపడతారు, అనేక ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు ఈ రథోత్సవ మహోత్సవంలో పాల్గొనడం ఆనందదాయకమని ఈ ఉత్సవం ఎంతో వైభవంగా, అంగరంగ వైభవంగా జరుగుతుందని మంత్రి తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలు సంతోషాలతో జీవించాలని, జిల్లాలోని ప్రజలందరూ సోదర భావంతో ఉండాలని, జిల్లా యంత్రంగానికి ప్రజలకు మంచి చేకూరాలని సింగోటం శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ,కొల్లాపూర్ సంస్థాన రాజవంశీకులు, ఆలయ ధర్మకర్త బాలా ఆదిత్య లక్ష్మణరావు లక్ష్మీనరసింహస్వామి రథోత్సవ వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు

## పాడి పశువుల కొనుగోలుకు స్త్రీనిది రుణాలు

## స్త్రీనిది మేనేజర్ విక్రమ్ కుమార్



**బిజినపల్లి మేజర్ న్యూస్:** వివిధ జీవనోపాదుల పై స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు రుణాలు అందించి మహిళల ఆర్థిక స్వావలంబనకు చేయూతనిస్తున్న స్త్రీనిధి పాడి అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం కు అనుగుణంగా మహిళా శక్తి కార్యక్రమం లో నిర్దేశించిన విధంగా పాడి పశువుల కోసం ప్రత్యేక రుణాలు అందించేందుకు నిర్ణయించినట్లు స్త్రీనిధి మేనేజర్ పి. విక్రమ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధి లోని వట్టెం, గుడ్లనర్వ గ్రామాలలో స్త్రీనిది రుణం ద్వారా కొనుగోలు చేసిన పాడి పశువులకు ఇన్సూరెన్స్ టాగింగ్ పూర్తి చేశారు.అనంతరం సంఘ సభ్యులు, లీడర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువుల కోసం 93270 రుణం మంజూరు చేయడం జరుగుతుందని ఈ రుణాన్ని 48 వాయిదాలలో చెల్లించాల్సి ఉంటుందని ,పశువులను తప్పనిసరిగా ఇతర రాష్ట్రాలలోనే కొనుగోలు చేయాలని అన్నారు . అనుకోని ప్రమాదాలు ఏర్పడి పశువు మరణిస్తే లబ్ధిదారులు నష్టపోకుండా బీమా సౌకర్యం ఉంటుందని ఆయన తెలిపారు. అదేవిధంగా నాటుకోళ్ల పెంపకానికి రుణం అందిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో బిజినెపల్లి మండల మహిళా సమాఖ్య కార్యదర్శి మాధవి, వివోఏలు కవిత, స్వాతి సంఘ సభ్యులు, లీడర్ లు పాల్గొన్నారు.

## విజయవంతమైన రక్తదాన శిబిరం




**అడ్డాకుల మేజర్ న్యూస్ :** 36 వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా వెస్టర్న్ ఆంధ్రా టోల్ వేస్ ప్రైవేట్ లిమిటెడ్ అధ్వర్యంలో మహబూబ్ నగర్ లోని ఎస్వీఎస్ ఆసుపత్రి వారిచే అడ్డాకుల మండల పరిధిలోని శాఖాపూర్ టోల్ ప్లాజా ఆవరణలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిభిరం, వైద్య శిబిరం, రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ప్రాజెక్ట్ మేనేజర్ దీప ప్రారంభించారు. 25 మంది దాతలు రక్త దానం చేశారు. అలాగే ప్లాజా సిబ్బంది తో పాటు వాహనాల డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్య క్రమం లో ఆపరేషన్ మేనేజర్ సంతోష్ కుమార్,మెయింటనెన్స్ మేనేజర్ జితేందర్, అకౌంట్స్ మేనేజర్ సతీష్, ఎక్విప్మెంట్ మేనేజర్ కిరీటి, సీనియర్ క్యాషియర్ సురేందర్ రెడ్డి, ఎస్వీఎస్, ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేసిన బిఆర్ఎస్ నాయకులు



**రేవల్లి మేజర్ న్యూస్ :** సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రం రేవల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామస్థాయి క్రీడా పోటీలను బిఆర్ఎస్ నాయకులు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా క్రికెట్ పోటీలో గెలిచిన వారికి బహుమతి మరియు బహుమానం డబ్బును గ్రామ మాజీ సర్పంచ్ గౌతమి శివరాం రెడ్డి అందజేశారు. అదేవిధంగా వాలీబాల్ పోటీలో గెలిచిన వారికి కూడా బహుమతి మరియు బహుమానం డబ్బును అందించడం జరిగింది క్రికెట్ క్రీడా కి స్పాన్సర్ గా మాజీ జెడ్పిటిసి బోర్ల భీమన్న మరియు మాజీ సర్పంచ్ గౌతమిశివరాం రెడ్డి 12000/- రూపాయలు అందించారు, బహుమతులు దాత మాజీ ఉపసర్పంచ్ అబ్బాస్ అందించడం జరిగింది అదేవిధంగా వాలీబాల్ పోటీలకు గాను మొదటి బహుమతి 3000 గౌతమీ శివరాం రెడ్డి, రెండవ బహుమతి కి అరవింద్ రెడ్డి 2000 రూపాయలు అందించడం జరిగింది.గ్రామ స్థాయిలో పోటీలు నిర్వహించి గ్రామ యువకులలో సమర్థ్యం పెంపోధించేకు కృషి చేస్తున్న నాయకుల కు గ్రామస్థులు ధన్యవాదములు తెలియజేసారు.

# సర్వేను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయ



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును ప్రభుత్వం ప్రారంభించనున్న నేపథ్యంలో,శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మండల పరిధిలోని పోమాల్ గ్రామంలో జరుగుతున్న ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల స్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని, ఈనెల16నుంచి 20వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వేలో ఎటువంటి పొరపాటు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని,ఈనెల16నుంచి 20వరకు నిర్వహించి క్షేత్రస్థాయి సర్వేలో లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారు చేయాలని,ఈనెల21నుంచి 24వరకు గ్రామ సభలు పక్కాగా, ప్రణాళికాబద్ధంగా, ఫ్లెక్సీలు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని,అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో ముసాయిదా జాబితాను ప్రచురించాలని,గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై వచ్చే అర్జీలను స్వీకరించి రిజిస్టర్ లలో నమోదు చేసుకోవాలని,ఈనెల21 నుంచి 25వరకు డేటాఎంట్రీలో తప్పులు దొర్లకుండా చూడాలని, ఈసర్వే,గ్రామ సభల పట్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని,విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని,ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,సాగుకు యోగ్యం కాని భూముల వివరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ నమోదు చేయొద్దని ఆదేశించారు.రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికి వెళ్లి కుటుంబ వివరాలు నమోదు చేయాలన్నారు.కొత్త రేషన్ కార్డుల పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ ప్రవీణ్ కుమార్, ఏవో ఆనంద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పారిజాత,గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి,నాయకులు రమేష్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కొందుటి నరేష్,కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సల్కే ప్రేమ్ చంద్,మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ నరసింహులు, పిడుగు లక్ష్మణ్, బి.ఆంజనేయులు, మదన్మోహన్ గౌడ్, జగన్మోహన్ గౌడ్, బిజెపి అంజి, అంగన్వాడీ టీచర్స్, మంజుల, చెన్నమ్మ, అన్నపూర్ణ, చిట్టెమ్మ, వివోఏ సంధ్యారాణి, గ్రామపంచాయతీ సిబ్బంది గొడుగు రామకృష్ణ, నరసింహులు, శ్రీశైలం గ్రామ ప్రజలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్ ప్రాజెక్టులకు భూముల పరిశీలన : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘాల సభ్యుల చేత సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు కొల్లాపూర్ మండలంలోని మాచినేనీ పల్లి గ్రామ శివారులో సోలార్ ప్రాజెక్టు చేపట్టడానికి కావలసిన భూమి దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 112, 113,115,116, 119 లను రెవిన్యూ, విద్యుత్ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబన కోసం సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రత్యేక ప్రాధాన్యతను అందిస్తోంది. ఈ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ పునరుత్పత్తి శక్తి వనరులను ప్రోత్సహించడమే కాకుండా గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం. ఈ నేపథ్యంలో కొల్లాపూర్ మండలంలోని మాచినేనిపల్లి గ్రామ శివారులో 40 ఎకరాల దేవాదాయ భూమిని సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించి, ప్రాజెక్టుకు అనుకూలమైన భౌగోళిక పరిస్థితులు, భూమి వినియోగం సామర్థ్యాన్ని ఏర్పాటుకు సంబంధించి విద్యుత్ అధికారులతో కలెక్టర్ చర్చించారు.ఈ ప్రాజెక్టు కోసం దేవాదాయ ఆధీనంలోని భూములను గుర్తించేందుకు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అందులో వినియోగం లేని ప్రభుత్వ భూములు, ప్రైవేట్ భూములు, దేవాదాయ భూములు, ఫారెస్ట్ భూములు, మరియు స్వంత భూములు సేకరించనున్నట్లు తెలిపారు. భూమి యాజమాన్యాలు ముందుకు వచ్చినప్పుడు అవసరమైన అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలు ఈ ప్రాజెక్టుకు కీలక భాగస్వామ్యంగా ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని, ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన నిధుల కోసం చిన్న సంఘాలు, గ్రామ సంఘాలు, మండల సమాఖ్యలు, మరియు జిల్లా సమాఖ్యల సాయంతో నిధుల సమీకరణ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదనంగా, ప్రాజెక్టు అమలుకు అవసరమైన సాంకేతిక శిక్షణలు మహిళా సంఘాలకు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఉత్పత్తి అయ్యే సోలార్ విద్యుత్‌ను సమీపంలోని సింగోటం గ్రామంలోని 220/33 కేవీ సబ్ స్టేషన్‌కు అనుసంధానం చేయడం జరుగుతుందని, విద్యుత్ గ్రిడ్ అనుసంధానానికి అవసరమైన సాంకేతిక వివరాలు, బడ్జెట్, మరియు ఇతర అంశాలపై విద్యుత్ శాఖ అధికారులతో కలెక్టర్ చర్చించారు. విద్యుత్ ఉత్పత్తి డిమాండ్ పెరుగుతుండటంతో, ఈ ప్రాజెక్టు ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక ప్రయోజనాలను అందించడమే కాకుండా, విద్యుత్ అవసరాలను తీర్చడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని కలెక్టర్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టు అమలు కోసం అన్ని విధాలా ప్రభుత్వ సహాయం అందించబడుతుందని, మహిళా శక్తి కార్యక్రమం ద్వారా, మహిళలకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో శిక్షణలు, పరికరాల సరఫరా, మరియు ఆర్థిక మద్దతు అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ సంఘాల ఆధ్వర్యంలో మొదటి విడతగా ప్రాజెక్టు ప్రారంభించే భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు నిర్వహించినట్లు తెలిపారు. ప్రైవేట్ భూములు ఉన్న యాజమాన్యాలు సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు రావాలని, వారు అవసరమైన భూమిని ప్రాజెక్టు కోసం అందిస్తే ప్రభుత్వ అనుమతులు వేగవంతంగా మంజూరు చేయబడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పునరుత్పత్తి శక్తి వనరులను అభివృద్ధి చేయడంతో పాటు, మహిళల ఆర్థిక స్థిరత్వానికి పునాది వేయడమే లక్ష్యంగా ఉంటుందన్నారు.ఈ ప్రాజెక్టు విజయవంతంగా అమలవుతుందనే నమ్మకంతో ప్రభుత్వం అన్ని స్థాయిల్లో భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తోందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో, విద్యుత్ శాఖ అధికారులు తాహసిల్దార్ తదితరులు ఉన్నారు.

## కొత్తకోట మదనపురం ఆత్మకూరు అమరచింత మండలాల్లో కలెక్టర్ పర్యటన





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలుకు అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పకడ్బందీగా జరగా లని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. పథకాలకు అర్హుల గుర్తింపు విషయమై శుక్రవారం కొత్తకోట, మదనాపురం, ఆత్మకూరు, అమరచింత మండలాల తహసిల్దార్ కార్యాలయాల్లో అధికారులతో వేర్వేరు సమావేశాలు నిర్వహించారు. అనంతరం పథకాలకు అర్హుల గుర్తింపు సర్వే ప్రక్రియ ఎలా జరుగుతుందో పరిశీలించేందుకు కొత్తకోట మండల పరిధిలోని రాయిని పేట, ఆత్మకూరు మండల పరిధిలోని మూల మల్ల, అమరచింత మున్సిపాలిటీ లోని 9వ వార్డ్ లలో సందర్శించి పథకాలకు అర్హుల గుర్తింపు ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో అనే విషయాన్ని పరిశీలించారు. ఆత్మకూరు మూలమల్ల గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ, ఫీల్డ్ అసిస్టెంట్లు విధుల్లో అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం పై వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతు భరోసా అమలు కోసం మండల పరిధిలో వ్యవసాయేతర, నాలా భూముల గుర్తింపు ప్రక్రియ పకడ్బందీగా, వేగవంతంగా చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, ఇందిరమ్మ ఇండ్ల కోసం చేసిన సర్వే ఆధారంగా తయారుచేసిన జాబితాపై సూపర్ చెక్ చేయాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లో నిజంగా అద్దెకు ఉంటున్న వారి జాబితాను గుర్తించాలని సూచించారు. ఇల్లు లేని నిరుపేదలకే లబ్ధి చేకూర్చడమే ఈ పథకం లక్ష్యమని సర్వే ఆధారంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు జడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్, బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, డిపిఓ సురేష్, తహసిల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, వ్యవసాయ అధికారులు, ఇతర సిబ్బంది, పాల్గొన్నారు.

**పబ్లిక్ నోటీసు**

**రిజిస్టర్డ్ డాక్యుమెంట్ కోల్పోవడం**

ఈ క్రింది రిజిస్టర్డ్ డాక్యుమెంట్ తప్పిపోయిందని / పోగొట్టుకున్నట్లు సాధారణ ప్రజలకు తెలియజేయడానికి
డాక్యుమెంట్ రకం: రిజిస్టర్డ్ సేల్ డీడ్
డాక్యుమెంట్ నం.: (డాక్యుమెంట్ నం.516/2000)
రిజిస్టర్డ్ తేదీ: (03-07-2000)
రిజిస్టర్ చేయబడింది: (సబ్-రిజిస్ట్రార్, మక్తల్)
ఆస్తి వివరాలు: (ఓపెన్ ప్లాట్, 56.0 చదరపు గజాలు, షాజాది బేగం W/o ఉమర్ అలీ సయ్యద్)
పైన చెప్పిన డాక్యుమెంట్ మక్తల్ పట్టణములో డాక్యూమెంట్ను జిరాక్స్ చేసుకోవడానికి వెళ్ళినప్పుడు అట్టి డాక్యుమెంట్ పోగుట్టుకొని పోయినది అట్టి డాక్యు మెంట్ కనుగొనడానికి తీవ్రంగా ప్రయత్నించినప్ప టికీ, అది కనుగొనబడలేదు మరియు పోయిందని భావించబడుతుంది. ఈ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో వెంటనే క్రింద తెలిపిన చిరునామాకు తెచ్చి ఇవ్వగలరని అభ్యర్థించబడింది.
సంప్రదింపు వివరాలు:

**ఖమరుద్దీన్ MD**
S/o ఉమర్ అలీ సయ్యద్
హౌం.నెం.6-78/1, బుర్హాన్ గడ్డ,
మక్తల్ (v.g.), మండల్ & జిల్లా)
(సెల్ నం.8074733432)
తేదీ: 18-01-2025

## చెంచుల జీవనోపాధుల మెరుగుదలలో తేనే సేకరణ దారులకు శిక్షణాకార్యక్రమం

### - కోనేరు సంస్థ డైరెక్టర్ యం, ఏ. సలీం



**అచ్చంపేట మేజర్ న్యూస్:** కోనేరు సంస్థ ఆధ్వర్యంలో అచ్చంపేట బల్మూరు మండల పరిధిలో గల చౌటపల్లి, బాణాల గ్రామంలో చెంచుల జీవనోపాధుల మెరుగుదలలో భాగముగా తేనే సేకరణ దారులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటుచేసి,వారి యొక్క విదివిధానాలను వివరించారు. ఈ సందర్భంగా కోనేరు సంస్థ డైరెక్టర్ ఎంఏ సలీం మాట్లాడుతూ ప్రస్తుత తేనే సేకరణ పాత పద్ధతిలో తీస్తున్నారని,దానికి స్వస్తి చెప్పి శాస్త్రీయ పద్ధతిలో తేనే తీయాలని అన్నారు. పాత పద్ధతిలో పొగబెట్టుట ద్వారా తేనెటీగలు చనిపోతాయి మరియు వలస పోయి అంతరించి పోయే ప్రమాదముంది అని అన్నారు.తీరీ పద్ధతిలో వారికి వివరముగా చెప్పిన అనంతరం అట్టి తేనె కిట్టు పరికరాలను సంస్థ ద్వారా చెంచులకు వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ విష్ణు, శివరామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి భువనేశ్వరి,సంస్థ కో-ఆర్డినేటర్ లు యం,డి.ఇస్మాయిల్, నందిని, శివయ్య,తేనే సేకరణ దారులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరిని సంక్షేమ పథకాలకు ఎంపిక చేయాలి : అదనపు కలెక్టర్ బెన్ శాలం



**మక్తల్ మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరిని సంక్షేమ పథకాలకు ఎంపిక చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బెన్ శాలం తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు అయినా సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వేను శుక్రవారం అదనపు కలెక్టర్ బెన్ షాలం,మక్తల్‌లోని దాసర్ దొడ్డి గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలను సందర్శించిన సబ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండల పరిధిలోని చిట్యాల, చిమన గుంటపల్లి గ్రామాల గ్రామపంచాయతీలను వనపర్తి సబ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సందర్శించారు. పంచాయతీ కార్యదర్శులు కొత్త రేషన్ కార్డుల మరియు రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్ల, ఇందిరమ్మ ఆత్మీయ నిరుపేద కూలీల లబ్ధిదారుల ఎంపికలు గ్రామంలో పర్యటించి పరిశీలన చేయాలని సూచించారు. పరిశీలన అనంతరం గ్రామసభల్లో లబ్ధిదారుల ఎంపికలు పకడ్బందీగా చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాఘవ ఎంపీ ఓ రవీందర్ బాబు పంచాయతీ కార్యదర్శి మద్దిలేటి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి తహసిల్దార్‌గా జయారాములు

**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల నూతన తహశీల్దార్ గా జయరాములు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. దామరగిద్ద మండలంలో అతి తక్కువ కాలంలో ప్రజలతో మమేకమై అను నిత్యం ప్రజలకోసం పనిచేశారు ఉద్యోగ రీత్యా బదిలీపై కొత్తపల్లి తహసిల్దర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ జయారములు మాట్లాడుతూ మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలపై ప్రజలు నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తూ ,ప్రజలకు మెరుగైన సేవలు అందేలా తన వంతు సహకారం అందిస్తానని తహశీల్దార్ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆనంతరం కార్యాలయ సిబ్బంది నూతన ఎమ్మార్వో ను బదిలీ పై వెళ్ళిన తహశీల్దార్ ను శాలువ పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయం స్టాఫ్‌తో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ విధిగా సమయపాలన పాటించి, ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బంది కి సూచనలు, సలహాలు తహసిల్దరు సూచించారు.

## సంక్షేమ పథకాల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాల పకడ్బందీగా సర్వే నిర్వహించి సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు ఆదేశించారు శుక్రవారం గోపాలపేట గ్రామంలో పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డుల జారీ పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు గుర్తించే సర్వేను పరిశీలించారు అర్హులైన రైతు కుటుంబాలకు మాత్రమే రైతు భరోసా ఇచ్చేందుకు జిపిఎస్ జియో ట్యా కింగ్ యాప్ ల ద్వారా వ్యవసాయ యోగ్యము లేని భూములు అనగా లేఅవుట్ ప్లాట్లు ఇరిగేషన్ రోడ్డు కొరకు సేకరించిన భూములు ఇల్లు నిర్మించుకున్న స్థలాలు పారిశ్రామిక స్థలాలను గుర్తించి రైతు భరోసా జాబితా నుండి తొలగించాలని అధికారులకు ఆదేశించారు ఏమాత్రం భూమిలేని ఉపాధ్యాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12000 ఆర్థిక సాయం అందించే నిజమైన లబ్ధిదారులను నిబంధన ప్రకారం సర్వేలో గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేవిధంగా ఇప్పటికే రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను సూపర్ చెక్ చేసి ఎవరైనా అనర్హులు ఉంటే గుర్తించి జాబితా నుండి తొలగించాలని అధికారులకు తెలిపారు కొత్త రేషన్ కార్డుల జారీకై ఇప్పటికే సిద్ధం చేసిన జాబితాను మరో మారు ఇంటికి వెళ్లి వాస్తవికతను పరిశీలించాలిని ఆదేశించారు సర్వే మొత్తం జనవరి 20 లోపు పూర్తి చేయాలని సర్వే ఆధారంగా రూపొందించిన జాబితాను జనవరి 21 నుంచి 24 వరకు జరిగే గ్రామసభల్లో పెట్టి తీర్మానం చేసి లబ్ధిదారుల తుది జాబితా సిద్ధం చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తిలక్ రెడ్డి ఆర్ఐ యాదయ్య ఏఈఓ నాగరాజు పంచాయత్ సెక్రెటరీ బాలరాజు లు ఉన్నారు

## ఒకరి నేత్రదానం-ఇద్దరికీ దృష్టి నీ కల్పిస్తుంది - పోతమంచి పద్మమ్మ నేత్రధానం





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శుక్రవారం ఉదయం 10.35 నిముషాలకు అనారోగ్యం తో శ్రీమతి పోతుమాంచి. పద్మమ్మ %ఔ/శీ% కృష్ణం రాజు సతీమణి పరమపదించారు వారి కుమారులు, కూతుర్లు, భర్త చనిపోయిన వెంబడే దైవ కార్యక్రమం చనిపోయిన తరువాత కూడా మళ్ళీ మా మాతృమూర్తి మరో ఇద్దరికీ కంటి చూపు ఇచ్చి మరోసారి జీవించే అవకాశం ఉందని నిర్ణయం తీసుకొని వెంటనే జిల్లా నేత్రాధికారి కొ్ర. బాలాజీకి,జిల్లా వైద్య అధికారి డా. స్వరాజ్యలక్ష్మి , డా. వెంకటదాస్ కి తెలియచేయడంతో వారు వెంటనే మహబూబ్నగర్ నుండి శ్రీ శివకుమార్ కండ్ల డొనేషన్ ఆఫీసర్ ను పిలిపించి వారి 2 కార్నియా లను కుటుంబం సమక్షంలో సేకరించడం జరిగింది ఈ మహోత్తమ కార్యక్రమం లో కృష్ణం రాజు వారి కుమారులు శ్రీనివాస్, నర్సింహా రాజు, రాంప్రసాద్, కూతుర్లు రేణుక దేవి, గాయత్రి, డా. వెంకటదాస్ జిల్లా డిప్యూటీ %ణవీనూ%, శ్రీనివాస్ పాల్గొన్నట్టు కొ్ర. బాలాజీ, నేత్రాధికారి తెలిపారు ఎవరైనా ప్రమాదం లో మరణించిన, ఆనారోగ్య కారణాల తో మరణించినా 6 గంటల లోపల కొ్ర. బాలాజీ నేత్రధికారి 9440876556, 7386940480 సమాచారం తెలిపితే వెంటనే తగు ఏర్పాటు చేస్తామని అవసరం అయిన వారికి మాత్రమే రిజిస్ట్రేషన్ అయిన వారికి ఎలాంటి రుసుము లేకుండా కార్నియ అమర్చి మళ్ళీ కొత్త జీవితం ఆరోగ్య మైన కంటి చూపు ప్రసాధించే అవకాశం ఉందని చనిపోయి కూడా సేవ చేసుకొని మానవుడే మహాత్ముడు భగవంతుడు అయ్యే అవకాశం వుందని, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నడుం బిగించాలని నేత్రదాన మహోద్యమానికి అందరు సహకారం ఇవ్వాలని కోరారు.

## ఉనికి కాపాడుకోవడం కోసమే కులం పేరుతో దూషించాడని ఆరోపణ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** దాడుల సంస్కృతి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుది అని తన ఉనికి కాపాడుకోవడం కోసమే మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి పై కులం పేరుతో దూషించాడని ఆరోపణ చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంతటి మల్లేష్ అన్నారు శుక్రవారం ఆయన విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 15న సాయంత్రం 8:00గంటల ప్రాంతంలో అచ్చంపేట పట్టణంలో జరుగుతున్న శ్రీ ఉమామహేశ్వర ప్రభ సందర్భంగా శ్రీ భ్రమరాంబ ఆలయం నుంచి ప్రభ బుధవారం వెళుతున్న సందర్భంగా సాయంత్ర%శీ% సమయం లోఅచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ఆలయంలో ఉన్న సమయం లో మాజీ ఏమ్మెల్యే గువ్వల బాలురాజు అదే సమయంలో ఆలయానికి రావడం జరిగింది అయితే రద్దీని దృష్టిలో పెట్టుకొని పోలీస్ డిపార్ట్మెంట్ వాళ్ళు గొడవ జరుగుతుందేమోనని భావించి అని మాజీ ఎమ్మెల్యే ని ఆపడం జరిగిందని జరిగిందన్నారు. అయితే దాని ఆసరా చేసుకొని మాజీ ఎమ్మెల్యే ఉనికి కాపడుకోవడం కోసం కులం పేరు తో దుశించారు అని అచ్చంపేట మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు అయితే కాంగ్రెస్ పార్టీ కి చెందిన గోపాల్ రెడ్డి కులం పేరుతో దుషినట్టు అయితే ని పక్కన ఉన్న నాయకులు మరియు నీవు అదే భ్రమరామ ఆలయంలోకి వచ్చి ప్రమాణం చెయ్యాలని అన్నారు. కులం పేరుతో మళ్లీ ఉనికి కాపుడుకోవాలి అని తాపత్రయపడుతున్నాడని కులం పేరుతో మతం పేరుతో రాజకీయం చేయడం నీకు వెన్నతోపెట్టిన విద్యని నీకు బడి,గుడి, పెళ్లి,పేరంటం, చావు, అని తేడాలేకుండా కొట్లాటలకు ఆద్యం పోస్తూ రాజకీయ మనుగడ కోసంరాజకీయ%శీ%చేసే రాజకీయ అజ్ఞానివి నీవని సొంత లాభం కోసం గువ్వల బాలురాజు భజన చేసేభజన పరులు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని,ఆత్మ వాంఛనకు గురి కావద్దని అన్నారు.ఈ కార్యక్రమం లొ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, అసెంబ్లీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజగోపాల్ మరియు మండల ఉపాధ్యక్షులు మాషయ్య, అచ్చంపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలుమూరి రాజు, మరియు గంట్ల సునీల్ కుమార్ తదితరులు పాలుగోన్నారు.

## కొత్త రేషన్ కార్డుల మంజూరు లిస్ట్ చూసి అవక్కైనా దరఖాస్తుదారులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** కాంగ్రెసు ప్రభుత్వం చేపట్టిన అభయహస్తం కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని హామీ ఇచ్చిన మధిరిగానే ప్రజలు కూడా ప్రజా పాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు వివరాలు జతపరిస్తూ ఎంతో కష్టపడి దరఖాస్తులు చేసుకుంటే లిస్టులో పేర్లు లేవని లబోదిబోమంటున్నారు. ఒక గ్రామం లో వందల దరఖాస్తులు చేసుకుంటే కొంత మంది పేర్లు రాజకోణం లో ఆలోచించి అధికారులు లిస్ట్ చేశారని అసలైన లబ్ధిదారుల ఎంపిక జరగలేదని లబ్ధిదారులు అంటున్నారు. అందుకు అధికారులు పొంతన లేని సమాధానం చెప్పి తప్పించుకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. గత 10 ఏళ్లుగా రేషన్ కార్డు లేని కారణంగా గ్రామాల్లో ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హత పొందలేకపోతున్నామని బాధపడుతున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభయస్తం లో భాగంగా కొత్త రేషన్ కార్డుల అందాజే స్తామని ప్రజాపాలనలో ప్రజల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. గురువారం రోజు అధికారులు కొత్త రేషన్ కార్డు లబ్ధిదారుల లిస్టులో పేర్లు లేవని ఆందోళనకు గురయ్యారు. అసంపూర్ణ లబ్ధిదారుల ఎంపిక అవకతవకలుగా వచ్చాయని సంబంధిత అధికారులను సమాచారం కోరగా పైనుండి వచ్చిన లిస్టులో మా దగ్గర ఉంది తప్ప మేము చేసింది ఏంలేదనీ ఎదైనా సందేహాలకు ఈనెల 20 నుండి 24 మధ్యలో జరిగే గ్రామసభలలో చూసుకోండాని మా బాధ ఇంక ఎవరితో చెప్పుకోవాలో అర్థం కావడం లేదన్నారు. ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు పత్రాలను గ్రామ సభ లో మా ముందు ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు. కనీసం ఈ ప్రభుత్వంలోనైనా ఆశపడ్డ నిరాశే ఎదురయింది అన్నారు. కుటుంబాలు పెరుగుతున్న రేషన్ కార్డులు పెరగడం లేదంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీని కారణంగా సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నామని తెలియజేస్తున్నారు. రాజకీయ కోణంలో కాకుండా అరువైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డు అందించే విధంగా చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని డిమాండ్ చేస్తున్నారు. ప్రజా పాలన డాటా ఎంట్రీ అనుభవం లేని వ్యక్తులచే చేయడం వల్ల ఈ తప్పిదాలు తప్పిదాలు జరగడంతో అసలైన లబ్ధిదారులకు న్యాయం చేకూరడం లేదని రేషన్ కార్డు లేని వారందరికీ మరో మారు అవకాశం కల్పించి అర్యులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వచ్చేలా చూడాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు. ఆరు కుటుంబాలు ఒకటే రేషన్ కార్డు శివశంకర్ గౌడ్ దామరగిద్ద మండలం అన్నాసాగర్ గ్రామనికి చెందిన శివశంకర్ గౌడ్ ఇంట్లో ఆరు కుటుంబాలు ఉండగా ప్రజా పాలన లో ఆరు కుటుంబాల వివరాలు విరివిగా కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోగా గురువారం రోజు విడుదలైన రేషన్ కార్డు లిస్టులో ఒక్కరి పేరు కూడా లేదని కావున అధికారులు మరోమారు అవకాశం ఇచ్చి క్షుణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు కల్పించాలని కోరారు.

## నర్వ ఇండియన్ గ్యాస్ లక్కీడ్రాలో 30 గ్రాములు వెండి పథకం

### - లక్కీడ్రా లో గవినోళ జ్యోతి కి 30 గ్రాముల వెండి పథకం



**నర్వ మేజర్ న్యూస్:** ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ ఏరియా ఆఫీస్ వారు ఇండియన్ గ్యాస్ స్టవ్ ఎక్స్చేంజ్ మేళాలో శ్రీ సాయి భాగవెంత్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ లో నిర్వహించిన నవంబర్ 01 నుండి జనవరి 13 వరకు కొత్త గ్యాస్ కనెక్షన్ తీసుకున్న వారికి సంక్రాంతి పండుగ సుందర్భంగా లక్కీ డ్రా తీయడము జరిగింది. ఈ లక్కీ డ్రా లో నర్వ మండలం లోని చంద్రఘడ్ గ్రామానికి చెందిన గావినోల జ్యోతి అనే మహిళ కు నిర్వాహకుడు మాదిరెడ్డి రవీందర్ రెడ్డి 30 గ్రాములు వెండి పథకం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమము లో నర్వ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సద్దలి ఆంజనేయ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ ఎన్మూళ్ల నరసింహా రెడ్డి, మరియు గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కర్కులమ్మ జాతర ఉత్సవాలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి.మేజర్‌న్యూస్:** భక్తుల ఇలవేల్పు కర్కులమ్మవదేవి జాతర ఉత్సవాలు శుక్రవారం నారాయణపేట మండలం బోమ్మన్ పాడ్ గ్రామంలో ఘనంగా జరిగాయి. ఉత్సవాల సందర్భంగా భక్తులు మహిళలు అమ్మవారికి బొనమెత్తారు. మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్దబోనం సమర్పించారు. అనంతరం కోళ్లు,మేకలు,గొర్రెలు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ప్రజలను పాడి పంటలు మంచిగా చూడాలని ప్రశాంత జీవితం సుఖ సంతోషాలు ప్రసాదించాలని వేడుకున్నారు.

## గిరిజన సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రవి నాయక్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరము గిరిజన సంక్షేమం కోసం కృషి చేస్తుందని కనూగుబండ తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రవి నాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలో ఉన్న కనూగు బండ తండా గ్రామపంచాయతీలోని శుక్రవారం కళ్యా నగర్ తాండ సమీపంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గిరిజన తండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన తాండల అభివృద్ధికి కృషి చేస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ నాయకులు సందీప్, రాజా, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా న్యాయవాది బోజరాజు ప్రశాంత్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన న్యాయవాది బోజరాజు ప్రశాంత్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టి పి సి సి లీగల్ సెల్, ఆర్టిఐ డిపార్ట్మెంట్ లకు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ,ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీ చంద్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కునూరు రంజిత్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు, లీగల్ సెల్ సేవలు ప్రతి కార్యకర్తకి అందేలా, గత ప్రభుత్వ హయంలో కాంగ్రెస్ కార్యకర్తల పైన నమోదు అయిన తప్పుడు కేసులు విచారణలో, కార్యకర్తలకి ఎటువంటి న్యాయ సహాయం చేయడంలో అయిన లీగల్ సెల్ ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు, ప్రతి కార్యకర్త లీగల్ సెల్ సేవలు వినియోగించుకోవాలని కోరారు, అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పక్క దారి పట్టకుండా పేద ప్రజల తరుపున అండగా వుంటూ, ఆర్టిఐ చట్టం గురించి ప్రతి ఒక్కరికి అవగాహన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ కునూరు రంజిత్ గౌడ్, రాష్ట్ర లీగల్ సెల్ కమిటీ సభ్యులు అనిల్ గౌడ్, సంతోష్, నిరంజన్, వంగల కర్ణ, న్యాయవాదులు తదితరులు ఉన్నారు.

## మహిళా శక్తి భవన నిర్మాణం కొరకు భూమి ఎంపిక పై పర్యవేక్షణ

### -నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ -స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్కర్నూల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లోని సర్వేనెంబర్ 368 భూమిలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం చేపట్టడానికి సంబంధించి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి తో కలిసి, రెవిన్యూ, మున్సిపల్ పంచాయతీరాజ్, డిఆర్డిఏ అధికారులతో ప్రాథమిక స్థాయిలో పరిశీలన చేపట్టారు. శాసనమండలి సభ్యులు కూచకుళ్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ కార్యక్రమం, మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబన, మరియు సామాజిక పురోగతి కోసం కీలకమైన చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళలకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, మరియు సామాజిక చైతన్యం కల్పించే ఈ ప్రాజెక్టు, జిల్లాలో మహిళా సాధికారత దిశగా ఒక కొత్త దారిని చూపించనుందని ఆయన తెలిపారు. మహిళల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చొరవలను కొనియాడుతూ, ఈ సందర్భంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి భవన నిర్మాణం ద్వారా, జిల్లాకు కేటాయించిన ఈ భవనాన్ని అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించి, మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించేందుకు సంబంధిత అధికారులు కావలసిన అనుమతులను వేగవంతంగా పూర్తిచేయాలని ఆయన సూచించారు. ఈ భవనాన్ని ఒక వేదికగా ఉపయోగించి, మహిళలు తమ సామర్థ్యాలను మరింత పెంచుకుంటూ, వారి జీవితాలను మెరుగుపరుచుకునేలా చేసే అవకాశాలు ఏర్పడతాయని, ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత, మహిళలు ఈ భవనంలో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొని, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళ సాధికారిత పెంపొందించే దిశగా ఇందిరా మహిళా శక్తి భవనాలు నిర్మిస్తున్నట్లు, నాగర్ కర్నూల్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా ఒక బలమైన వేదికగా, ఆర్థిక, సామాజిక, మరియు సాంస్కృతిక పరంగా వారి సాధికారతను పెంపొందించె%శీ%దుకు ఉపయోగపడుతుందని సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలు మరియు ఇతర మహిళా శక్తి కార్యక్రమాలతో సంబంధం ఉన్నవారికి అనువైన వసతులను అందించడానికి, ఈ భవనం తలపెట్టడ%శీ% జరిగిందని, భవనంలో మహిళలకు ఉపాధి అవకాశాలు, శిక్షణ, సామాజిక పరమైన ప్రోత్సాహం, ఇంకావారి సామర్థ్యాలను పెంచే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో భూమి ఎంపిక కోసం సమగ్రంగా స్థల పరిశీలన చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ భవన నిర్మాణం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతో పాటు, సామాజిక సాంస్కృతిక అంశాలపై కూడా దృష్టి పెట్టడం, వారి మనోభావాల పరిరక్షణ, మానవ హక్కుల పరిరక్షణ వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటుందని కలెక్టర్ సూచించారు. భవన నిర్మాణం అనేది మహిళల జీవితాలలో పెద్ద మార్పును తీసుకురావడమే కాకుండా, వారి అభ్యున్నతికి, ప్రజాస్వామ్య స్థాయిలో వారికి మరింత ప్రాధాన్యతను ఇస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తి కావడంతో, మహిళలు తమ సామర్థ్యాలను మరింత అభివృద్ధి చేసుకోగలుగుతారని మరియు తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవచ్చని వివరించారు, ప్రభుత్వ%శీ% ప్రణాళిక ద్వారా, మహిళలకు ఎక్కడైనా ఏమైనా అవరోధం లేకుండా వ్యాపారాలు ప్రారంభించడానికి, శిక్షణ అందించడానికి, వారి సామర్థ్యాలను ప్రదర్శించడానికి అనుకూల వాతావరణం ఉంటుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

## సంక్షేమ పథకాల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు



**రేవల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 తేదీ నుండి ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు గుర్తించే సర్వేను అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు శుక్రవారం రేవల్లి మండలం కేశంపేట, ఏదుల గ్రామలలో తనిఖీ చేశారు. అయన ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ అర్హులైన రైతు కుటుంబాలకు మాత్రమే రైతు భరోసా ఇచ్చేందుకు జి.పి.ఎస్, జియో ట్యాగింగ్ యాప్ ల ద్వారా వ్యవసాయ యోగ్యం లేని భూములు అనగా లే అవుట్ ప్లాట్లు, ఇరిగేషన్, రోడ్డు కొరకు సేకరించిన భూములు, ఇప్పటికీ ఇళ్ళు నిర్మించుకున్న స్థలాలు, పారిశ్రామిక స్థలాలను గుర్తించి రైతు భరోసా జాబితా నుండి తొలగించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఏ మాత్రం భూములు లేని ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం అందించే నిజమైన లబ్దిదారులను నిబంధనల ప్రకారం ఈ సర్వేలో గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యే విధంగా ఇప్పటికే రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను సుపర్ చెక్ చేసి ఎవరైనా అనర్హులు ఉంటే గుర్తించి జాబితా నుండి తొలగించాలని అధికారులను ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల జారికై ఇప్పటికే సిద్ధం చేసిన జాబితాను మరోమారు ఇంటికి వెళ్లి వాస్తవికతను పరిశీలించాలని ఆదేశించారు. సర్వే మొత్తం జనవరి 20 లోపు పూర్తి చేయాలని, సర్వే ఆధారంగా రూపొందించిన జాబితాను జనవరి 21 నుంచి 24 వరకు జరిగే గ్రామ సభల్లో పెట్టి తీర్మానం చేసి లబ్ధిదారుల తుది జాబితా సిద్ధం చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ వెంట తహసిల్దార్ లక్ష్మి దేవి , ఎంపీడీఓ , ఇతర అధికారులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును కులం పేరుతో దూషించిన గోపాల్ రెడ్డి

### - ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ఎస్పై కి ఎమ్మార్పీఎస్ వినతి



**అచ్చంపేట మేజర్‌న్యూస్ :** ఈనెల 15న ప్రభా ఉత్సవ వేడుక సందర్భంగా భ్రమరాంబ దేవాలయం దగ్గర బి ఆర్ఎస్ మరియు కాంగ్రెస్ ఘర్షణలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పై కులం పేరుతో మాదిగ కులస్తుడవు నీవు అని బూతులు తిడుతూ దుర్భుషలాడిన అచ్చంపేట మండలం పల్కపల్లి గ్రామానికి చెందిన ఆడపాల గోపాల్ రెడ్డి తండ్రి వెంకటనారాయణ రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని శుక్రవారం అచ్చంపేట ఎస్సైకి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నేతలు మాట్లాడుతూ గతంలో కూడా ఇదే గోపాల్ రెడ్డి పల్కపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పై కూడా కులం పేరుతో దూషిస్తూ అవహేళన గా మాట్లాడిన గోపాల్ రెడ్డి పై గతంలో కూడా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పిర్యాదు చేయడం జరిగిందని కావున గత పిర్యాదు ప్రస్తుత పిర్యాదు తక్షణమే గోపాల్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం భవిష్యత్ లో ఇలాగే మాదిగలని కించపరిచేలా మాట్లాడితే గోపాల్ రెడ్డి కి తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సౌట కాశిం, ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి బుక్కాపురం మహేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు జీలకర సాంబశివరావు, ఆలేటి బాలరాజు, కొయ్యల రమేష్ ,బరపటి రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీకి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్

### - మానవత్వంతో స్పందించిన యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితా మధు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిండు గర్భిణీ స్త్రీ ప్రాణాన్ని రక్షించేందుకు యువశక్తి ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చి శుక్రవారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ ,శ్రీలత అనే గర్భిణీ డెలివరీ కోసం నారాయణ పేట ఏరియా హాస్పటల్ నుంచి పాలమూరు జిల్లా గవర్నమెంట్ హాస్పటల్ లో అడ్మిట్ చేశారని తెలిపారు. వివరలోకి వెళితే నారాయణ పేట జిల్లా ధన్వాడ గ్రామానికి చెందిన శ్రీలత ను డెలివరీ కోసం గవర్నమెంట్ హాస్పటల్ లో అడ్మిట్ చేశారు. అనంతరం పరీక్షించిన వైద్యులు రక్తం తక్కువ ఉంది . వెంటనే అరుదుగా దొరికే ఎబి నెగటివ్ ఎక్కించాలి అన ప్లాస్మా కోసం ఉమ్మడి పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంకులలో మొత్తం వెతికి దొరకక పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనలో పడ్డారు. ఎవరు ముందుకు రాకపోవడంతో కనిపించిన వారందరిని అడగడంతో యువశక్తి ఫౌండేషన్ అండగా ఉంటుందనే విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. మానవతా దృక్పధంతో సాటి పసిపాప ప్రాణాల్ని కాపాడాలని నిర్ణయించుకున్న సాయితేజ వెంటనే ఫౌండేషన్ మెంబెర్ శివ తో ఎబి నెగటివ్ రక్త దానం చేసి గర్భిణీ స్త్రీ కి అండగా నిలబడ్డారు. అదే విధంగా ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు. ఎంతోమంది గర్భిణీ స్రీలు, క్యాన్సర్, డయాలసిస్, డెంగ్యూ, రక రకాల ఆపరేషన్ కోసం రక్తం దొరకక సాటి మనిషిని ఆశ్రయిస్తారు. కాబట్టి మీ యొక్క రక్తానమూనాలు తెలుసుకొని అవసరం అయినపుడు రక్తదానం చేసి సాటి మనిషి ప్రాణాలకు అండగా నిలవాలని యువతని కోరారు. పాప పుట్టడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, శిరీష, సంతోష్, గిరిధర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉర్దూఘర్ నిర్మాణానికి నిధులు కేటాయించడం అభినందనీయం

### - ఆల్ మెవ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారుక్ హుస్సేన్



**పాలమూరు మేజర్ న్యూస్:** ముస్లింల ప్రధాన డిమాండ్ గా ఉన్న షాది ఖానా ఉర్దూఘర్ నిర్మాణానికి 45 కోట్ల రూపాయలనిధులు కేటాయించడం అభినందనీయమని ఆల్ మెవ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారూఖ్ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లింల అవసరాలు గుర్తించకుండా గత ప్రభుత్వం పది ఏళ్లుగా కేవలం ప్రచారానికి పరిమిత మైతే నేడు ప్రభుత్వం ముస్లింల అభివృద్ధిని మాటల్లో కాకుండా చేతల్లో చూపించడంతో ముస్లింలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ముస్లింల అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అభినందనీయుడు అని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పట్టణంలోని వివిధ మస్జిద్ లు,ఈద్గాలు, జహంగీర్ పీర్ దర్గా,ఇటి ఐ, వక్ఫ్ కాంప్లెక్స్, ఖబ్రస్తాన్ ల కాంపౌండ్ వాల్స్ నిర్మాణా ల కోసం కోట్లాది రూపాయలు మంజూరు చేస్తూ ప్రభుత్వ అనుమతులు సాధించడం గొప్ప విషయమని తెలిపారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అభివృద్ధి పనులు ప్రారంభించాలని ప్రకటనలో ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## ధర్మ టీచర్స్ యూనిటి (%ఖుఖ%) క్యాలెండర్ ఆవిష్కరణ



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి కే. రమేష్ కుమార్ ధర్మ టీచర్స్ యూనిటీ క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రకాల సామర్థ్యాలను చేరుకునే విధంగా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులే చదువుతున్నారని వారి భవిష్యత్తు అంతా ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉన్నదని దానిని దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులు పనిచేయాలని తెలియజేశారు. తరగతి గదిలోని దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని ఆ రకంగా విద్యార్థులకు దేశభక్తి సంస్కృతి సాంప్రదాయాలు భారత రాజ్యాంగ విలువలు నేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మ టీచర్స్ యూనిటి జిల్లా అధ్యక్షుడు గుడిపల్లి నిరంజన్, ప్రధాన కార్యదర్శి కూరాకుల ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు కొంగరి జానయ్య, నోడల్ అధికారి డి కురుమయ్య, అకాడమిక్ మానిటర్ ఆఫీసర్ షఫీద్దీన్, సెక్టోరియల్ అధికారి వెంకటయ్య, మురళి, ఉపాధ్యక్షుడు నలవాల అర్జున్ కోశాధికారి సైదులు కార్యవర్గ సభ్యులు వలిగి తిరుపతయ్య, పరుశరాములు, కూరాకుల వెంకటయ్య, రాకేష్ మహేష్, సుదర్శన్, బాలయ్య జిలుకర రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ




**పాలమూరు మెజర్‌న్యూస్:** తెలంగాణమెడికల్ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆ సంఘం యూనియన్ నాయకులతో కలిసి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని,ఆసుపత్రిలో డ్యూటీని బాధ్యతగా భావించాలని సూచించారు. రోగులను ఆప్యాయంగా పలకరించాలని, మెరుగైన వైద్య వైద్య సేవలు అందించి జనరల్ ఆస్పత్రికి మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ సామ్యూల్, బెజ్జుగం రాఘవేంధర్, ఏఐ టీయుసి రాష్ట్ర నాయకులు సత్యనారాయణ రెడ్డి, పి సురేష్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ రాంమోహన్, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** జగత్ పల్లి గ్రామంలో హరిజన్ తాటిపాముల సవరయ్య మృతి చెందగా ఈ విషయాన్ని చెవ్వ గట్టు యాదవ్ ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి, అంత్యక్రియలు ఖర్చుల నిమిత్తం, అక్షరాల 5000/బి రూపాయలను చెవ్వ గట్టు యాదవ్ ద్వారా మరియు జగత్పల్లీ గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతల ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, శేషు యాదవ్, చంద్రయ్య సాగర్, చంద్రయ్య, వెంకటేష్, అశోక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాల ప్రక్రియ పగడ్బందీగా జరగాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**అమరచింత, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ పగడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం అమరచింత మునిసిపాలిటీల్లో జరుగుతున్న ప్రజా సంక్షేమ పథకాల గుర్తింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పట్టణంలోని 9వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల అర్హుల గుర్తింపు సర్వే ప్రక్రియను ఆదర్శ సురభి పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆదర్శ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు కల్పిస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గుర్తింపులో అధికారులు అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు పగడ్బందీగా సర్వేను చేయాలని అధికారులకు ఆదేశించారు. రైతు భరోసా అమలు కోసం మండల పరిధిలో వ్యవసాయతర, నాలా భూముల గుర్తింపు పగడ్బందీగా వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయతర భూములను గుర్తించే ప్రక్రియను చేపట్టిన వ్యవసాయ విస్తరణ అధికారులకు తహసిల్దార్, ఎం ఏ ఓ ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. వ్యవసాయతర భూములను, లేఅవుట్లు చేసిన భూములను, భూ సేకరణ చేసిన తదితర భూములలో అలసత్వం వహించకుండా గుర్తించాలని అధికారులకు ఆదర్శ సురభి ఆదేశించారు. ఇటీవల జరిగిన ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల జాబితాను వెంటబెట్టుకుని పంచాయతీ కార్యదర్శులు కొత్త రేషన్ కార్డుల అర్హుల గుర్తింపు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించిన మండలంలో ఉన్న జాబు కార్డుల ఆధారంగా కుటుంబ ఆర్థిక స్థితిగతులను, వారి పేరుపై ఏమైనా భూమి ఉన్నదా అనే వివరాలు పగడ్బందీగా పరిశీ లించాలని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీల జాబితా ఆధారంగా లబ్ధిదారుల ఆధార్ వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు సరిగా ఉన్నాయా లేవా అనే విషయాలను తప్పకుండా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం చేసిన సర్వే ఆధారంగా తయారుచేసిన జాబితాపై సూపర్ చెక్ చేయాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఇల్లు లేని నిరుపేదలకే లబ్ధి చేకూర్చడమే ఈ పథకం యొక్క లక్ష్యమని సర్వే ఆధారంగా వాస్తవమైన లబ్ధిదారులను గుర్తించాలని అధికారులకు ఆదర్శ సురభి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సురేష్, తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నూరు ల్ నజీబ్, మండల వ్యవసాయ అధికారి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు



**- సింగోటం శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించాలి**

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,**

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** కొల్లాపూర్ మండలంలోని సింగోటం జాతరలో భక్తులకు అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు అన్ని శాఖల అధికారులు ఎల్లవేళలా పర్యవేక్షించాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు జాతరలో భక్తుల ఏర్పాట్లను పర్యటించారు. మంత్రి, జిల్లా కలెక్టర్ జాతరలోని పలువురు భక్తులతో స్వయంగా మాట్లాడి ఏర్పాటు చేసిన వసతులు సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా ఏర్పాటు చేస్తే బాగుంటుందా అని ప్రత్యేకంగా భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ%ౌౌ% ఈనెల 14 నుంచి ప్రారంభమైన జాతర ఈనెల 21 వరకు జాతర జరగనుందని, ఇప్పటికే భక్తులు పెద్దఎత్తున లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుంటున్నారు. నేడు సాయంత్రం జరగనున్న రథోత్సవం కార్యక్రమానికి భక్తులు వివిధ రాష్ట్రాలు జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వస్తారని, అందుకు అనుగుణంగా వసతులను కల్పించాల్సిందిగా వివిధ శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. కొల్లాపూర్ మండలంలోని సింగోటం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ప్రతి సంవత్సరం అత్యంత భక్తిశ్రద్ధలతో జాతర నిర్వహిస్తారన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ%ౌౌ% సింగోటం జాతరలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి భక్తులకు అత్యవసర పరిస్థితుల్లోఆరోగ్య సేవలు అందించేందుకు కల్పించిన వైద్య సేవలను వైద్యులతో అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు అవసరమైన అంబులెన్సును సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రథమ చికిత్సకు అందించాల్సిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని భక్తులకు ఏదైనా అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని వైద్యులకు కలెక్టర్ ఆదేశించారు. ఏ ఒక్క అధికారి తమకు విధించిన విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. వారి వెంట జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు, కొల్లాపూర్ ఆర్డీవో, విద్యుత్ శాఖ అధికారులు, తాహసిల్దార్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు గ్రామ మాజీ సర్పంచ్ వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

## సనాతన ధర్మం, సంస్కృతి పరిరక్షణలో సమాజం కీలక భూమిక పోషించాలి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వీరు జాతీయ ప్రచారక్ పేట్రియాటిక్ శివకరణ్ సింగ్ గారు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఫతేపూర్ జిల్లా ఖరోలి నుండి పాదయాత్ర చేపట్టి భారత, చైనా సరిహద్దు నీలం లోయ గుండా కన్యాకుమారి చేరుకున్నారు. అక్కడి నుండి మళ్ళీ తిరిగి ఖరోలీ కి పాదయాత్ర చేస్తూ నిన్న రాత్రి వనపర్తి పట్టణానికి చేరుకున్న సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మరియు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకులు కావలి శీను బీజాపూర్ తిరుపాజీ విశ్వహిందూ పరిషత్ వాకిటి హర్షవర్ధన్ ఆధ్వర్యంలో వారికి సాధర స్వాగతం పలికి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ ప్రచారక్ పేట్రియాటి శివకరణ్ సింగ్ మాట్లాడుతూ భరతమాతను పరమవైభవ స్థితిలో నిలుపుటకు సమాజాన్ని సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉందని అందుకు తన పాదయాత్ర ఒక భూమిక కావాలన్నదే తన లక్ష్యమని, ప్రపంచంలో ఎక్కడ లేని యువ శక్తి దేశ సొంతమని వారి శక్తియుక్తులు దేశహితానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. వ్యసన ధోరణల నుండి విముక్తి కల్పించి, దేశప్రయోజనాలకు వీలుగా వారిని తగురీతిలో సన్నద్ధం చేయటానికే తాను పాదయాత్ర చేపట్టినట్లు వివరించారు. ఈదేశాన్ని సుసంపన్నమైన, బలీయమైన, పటిష్టమైన స్థితిలో నిలపటానికి సమాజాన్ని జాగృతం చేయటమే తమ పాదయాత్ర లక్ష్యమన్నారు.

## జిల్లాలోనే వ్యవసాయ మార్కెట్ ను అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేస్తాం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి సహాయ సహకారాలతో జిల్లాలోనే నవాబుపేట్ వ్యవసాయ మార్కెట్ యార్డును అగ్రగామిగా నిలిపేందుకు అందరం సమిష్టిగా కృషి చేస్తామని,నవాబుపేట్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పోమాల్ హరలింగం తెలిపారు.ప్రస్తుత పాలకవర్గ కమిటీ సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు మార్కెట్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పనిచేస్తామని,పాలకవర్గానికి వ్యాపారులు,ట్రేడర్లు,మిల్లర్లు,రైతులు తమ సహాయ సహకారాలు సంపూర్తిగా అందించాలని ,రైతులకు,వ్యాపారులకు,అవసరమైన అన్ని అభివృద్ధి పనులు మా హయాంలో చేపట్టేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తామని,వ్యాపారులు,రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని,శుక్రవారం మార్కెట్ ప్రహరీ గోడ,గదుల,మరమ్మత్తుల పనులకై,సిసి రోడ్లు,మరుగుదొడ్లను నిర్మించేందుకు,వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,మార్కెట్ సెక్రటరీ రమేష్,ఎఈ కృష్ణయ్యతో కలిసి ఆయన పరిశీలించారు. ఈకార్యక్రమలో మార్కెట్ డైరెక్టర్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి ఆధ్యాపకుల నోటిఫికేషన్

**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకుల కొరకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ ఈ.నారాయణ గౌడ్ ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ చరిత్ర, పొలిటికల్ సైన్స్,వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, కంప్యూటర్ సైన్స్,వంటి సబ్జెక్టులకు పీజీలో జనరల్ 55%, ఎస్సీ మరియు ఎస్టీ అర్హత 50% అర్హత కలిగి ఉండాలని అన్నారు. దరఖాస్తు చేసుకోబోతున్న అభ్యర్థులు అటెస్టెడ్ కాపీలు జతపరిచి ఈనెల 21 తేదీలోపు కళాశాలలో ఇవ్వాలని అలాగే అభ్యర్థులు ఎంపిక తేదీని త్వరలో ప్రకటిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## శ్రీ ఉమామహేశ్వర దేవస్థానికి వచ్చే భక్తులకు ఏర్పాట్లు ను పర్యవేక్షిస్తున్న ఆలయ చైర్మన్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఏర్పాట్లు చేసి ,భోగ మహేశ్వరం నుండి కొండ పైన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం వరకు ఆర్టీసీ అధికారులు బస్సులను ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి శుక్రవారం భోగ మహేశ్వరం నుండి బస్సులో ప్రయాణిస్తూ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని సౌకర్యాలను గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు.

## నేటి ఎన్టీఆర్ వర్ధంతిని విజయవంతం చేయాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామా రావు వర్ధంతిని నారాయణ పేట జిల్లా కేంద్రంలో శనివారం 18న ఘనంగా నిర్వహిస్తున్న ట్లు ఆపార్టీ సీనియర్ నాయ కుడు కే. ఓంప్రకాష్ ఒక ప్రక టనలో తెలిపారు.ఈ సంద ర్భంగా పట్టణంలోని సెంటర్ చౌక్,సత్యనారాయణ చౌర స్తాలో ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరు గుతుందని,అలాగే ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులుకార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఘన నివాళి అర్పించి విజయ వంతం చేయాలని కోరారు.

## అంతిమ సంస్కారానికి ఆర్థిక సహాయం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోమాల్ గ్రామానికి చెందిన అలూరి నరసింహులు అకాల మరణానికి చింతిస్తూ పోమాల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంతిమ సంస్కారానికి 8500రూపాయలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ తహశీల్దార్ గా బి.వెంకటేష్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల నూతన తహశీల్దార్ గా బి.వెంకటేష్ శు క్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎమ్మార్వో గా పనిచేసిన దయాకర్ రెడ్డి, దామరగిద్ద మండలానికి బదిలీ కాగా , నారాయణ పేట ఆర్డీవో కార్యాలయంలో



అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ బదిలీ పై కృష్ణ మండల తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ మాట్లాడుతూ మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలపై ప్రజలు నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తూ ,ప్రజలకు మెరుగైన సేవలు అందేలా తన వంతు సహకారం అందిస్తానని తహశీల్దార్ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది నూతన ఎమ్మార్వో ను బదిలీ పై వెళ్ళిన తహశీల్దార్ ను శాలువ పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయం స్టాఫ్ తో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ విధిగా సమయపాలన పాటించి,ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బంది కి సూచనలు, సలహాలు ఎమ్మార్వో సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ నాగేంద్ర ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ రెడ్డి,ఆర్ ఐ అమర్నాథ్ రెడ్డి,వకుళ, రాజేశ్వరి,మమత,అజిమా, సంతోష్,రాజు,ప్రమోద్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డీవో ఆకస్మిక తనిఖీ.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో రైతు భరోసా పథకం కింద సాగుకు యోగ్యమైన భూమి, సాగుకు పనికిరాని భూముల వివరాలను పరిశీలిస్తున్న మార్చాల గ్రామ టీమ్ ను శుక్రవారం కల్వకుర్తి ఆర్డీవో శ్రీను నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పకడ్బందీగా వివరాలు సేకరించాలని ఆర్డీవో సూచించారు, ఆయన వెంట తహసిల్దార్ ఇబ్రహీం, ఆర్ ఐ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా పల్లకి సేవలో పాల్గొన్న చైర్మన్.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని శ్రీ శైల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో బుధవారం నుండి ప్రారంభమైన శ్రీ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం బ్రహ్మోత్సవాలు మూడవరోజు స్వామివారిని అశ్వవాహన%శీ%పై పల్లకి సేవలో పాల్గొన్న ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి ఆలయ ఈవో శ్రీనివాస రావు, పోలకమండలి సభ్యులు పవన్,సైదులు , వేదమంత్రాలతో అర్చకులు వేద పండితులు , అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు స్వామివారి సేవలో పాల్గొన్నారు.

## బాధితున్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకుడు



**అడ్డాకుల,మేజర్ న్యూస్:** అడ్డాకుల గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పరుశరాములు బావ గుడిబండకు చెందిన కుమ్మరి కొండన్న అనారోగ్యంతో మహబూబ్ నగర్ లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జిల్లా కార్యదర్శి విజామోహన్ రెడ్డి,మండల కాంగ్రెస పార్టీ అధ్యక్షుడు శ్రీహరి, వేనాథ్, రవి తదితరులు బాధితున్ని శుక్రవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన ఏర్వ సాయిప్రసాద్ యాదవ్



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** కడుకుంట్ల గ్రామానికి చెందిన కడారి శకుంతల అనే మహిళ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ గురువారం మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని గ్రామ నవభారత్ యూత్ యువకులు సాయి ప్రసాద్ యాదవ్ కి తెలియచేయగా వెంటనే స్పందించి 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

## అనారోగ్యంతో ఉన్న బాధితుడికి ఎల్వోసి అందజేత



**నర్వ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లంకాల గ్రామానికి చెందిన జములయ్యల వెంకటేష్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి తెలియజేయడంతో, ఎమ్మెల్యే వెంటనే స్పందించి జె వెంకటేష్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1.50 లక్షల (ఒక్క లక్ష యాభై వేల రూపాయల) ఎల్ఓసి ని బాధితుడికి అందజేశారు. జె. వెంకటేష్ తండ్రి జె. చిన్న కిష్టన్న కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్వ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ లంకాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొట్ల శ్రీనివాసులు, బీసం రవి, బి పాండు సాగర్,జికే మూర్తి, దొరకుంట కృష్ణయ్య టి. లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, బాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై పోరాడేదే ఐజేయు సంఘం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాష్ట్ర కార్యదర్శి జి, మధుగౌడ్. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడేదే టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘమని రాష్ట్ర కార్యదర్శి జి, మధుగౌడ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని టిఎస్ యుటిఎఫ్ భవనంలో కల్వకుర్తి డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు, జిల్లా అధ్యక్షులు జి, సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మధు గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్న ఏకైక సంఘం టి యు డబ్ల్యు జే ఐజేయు సంఘమని ఆయన అన్నారు, ఆనంతరం కల్వకుర్తి డివిజన్ పరిధిలోని 74 మంది జర్నలిస్టులు సభ్యత్వం తీసుకున్నారని, దానికి సంబంధించిన డబ్బులను అందజేసినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు కర్ణయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, వివిధ మండలాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల నూతన తహశీల్దార్ గా బి. వెంకటేష్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్ అధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయంలో తహశీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువ పూలమాలతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం సీనియర్ నాయకులు పల్లె సురేష్, యూత్ అధ్యక్షులు సర్ఫరాజ్ మాట్లాడుతూ మండల ప్రజలకు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కారించి, మండల అభివృద్ధికి కృషి చేయాలని తహశీల్దార్ ను కోరారు. ఆనంతరం తహశీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పల్లె సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, వాకిటి బాబు ,సుదర్శన్, ఖాజా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జంగిల్ సాబ్ ఉర్సులో పాల్గొన్న గొంగళ్ల రంజిత్ కుమార్



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నీలహళ్లి గ్రామంలో ఉర్సు సందర్భంగా జంగిల్ సాబ్ దర్గా కి వెళ్లి దర్శించుకున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఉర్సు సందర్భంగా గ్రామ ప్రజలు రంజిత్ కుమార్ కు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబుతో పాటు ఆ గ్రామ నాయకులు మునెప్ప,రామ్, జగదీష్, ఇస్మాయిల్,రంగన్న, తదితరులతోపాటు నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు డ్యాగదొడ్డి ఆంజనేయులు,అదవి ఆంజనేయులు,మల్దకల్, విష్ణు, ప్రేమ్ రాజ్, రంగస్వామి,రమేష్,జగదీష్, భూపతి నాయుడు,నాగేష్,దొడ్డన్న, అంజి,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## భాధితులకు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లు అప్పగించిన, ఎస్ఐ రాము



**రేవల్లి మేజర్ న్యూస్ :** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను వెతికి పట్టుకున్న రేవల్లి పోలీసులు శుక్రవారం బాధితులకు అప్పగించాడం జరిగింది. అప్పగించిన వారిలో చెన్నారం గ్రామానికి చెందిన గంగనామోని సాయిలు, గొరిదేవిపల్లి గ్రామానికి చెందిన విజయ్ కుమారు లు తమ మొబైల్ ఫోన్లు పోయిందని డిసెంబర్ 22న ఒకరు. జనవరి 1న మరొకరు స్థానిక రేవల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది . బాధితులు పొందుపరిచిన వివరాలతో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోయిన వివో, ఐ క్యూ ఫోన్లను గుర్తించి, వాటిని బాధితులకు స్టేషన్లో అప్పచెప్పడం జరిగింది అని ఎస్ఐ రాము తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు పోగొట్టుకున్న తమ ఫోన్లను కనిపెట్టి తమకు అప్పజెప్పడం చాలా సంతోషంగా ఉందని,వారు రేవల్లి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల అందజేత : ఎస్సై నందికర్



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో గత డిసెంబర్ నెలలో పోగొట్టుకున్న 6 సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధిత యజమానులకు అప్పగించినట్లు స్థానిక మండల ఎస్ఐ నందికర్ శుక్రవారం మీడియాకు తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. మండల పరిధిలో సెల్ ఫోన్స్ పోగొట్టుకున్న వారి ఫోన్స్ సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా 6 ఫోనులను ట్రేస్ చేసి ఫోన్స్ ను పోగొట్టుకున్న సెల్ ఫోన్లు బాధితులను స్టేషన్‌కు పిలిపించి ఎస్సై నందికర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా, చోరీకి గురైనా సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను పొందుపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిజమైన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడెమోని నరసింహులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి మాట్లాడుతూ,గ్రామాలలో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ తదితర పథకాల అమలుకై అధికారులు ఇందిరమ్మ కమిటీలతో కలిసి గ్రామాలలో సర్వేకు వెళు తున్నారని,అధికారులు సర్వేకు వెళ్లే సమయంలో అన్ని గ్రామాలలో మాజీ సర్పంచులు,మాజీ యంపీటీసీలు మాజీ ఉపసర్పంచులు,బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు అధికారులతో వెళ్లి పార్టీలకు అతీతంగా పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందేటట్లు చూడాలిని.ఎక్కడైన ఏకపక్షంగా లబ్ధిదారుల పట్టిక తయారు చేస్తే పైఅధికారులకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

మండలానికి ఎమ్మెల్యే రాక ఏర్పాట్లకై నాయకుల సమావేశం.



శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ : శనివారం శ్రీరంగాపూర్ పట్టణ మరియు మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకై విచ్చేయుచున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కార్యక్రమం గురించి మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఈరోజు సమావేశంను ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో శంకుస్థాపనలు చేసి తదనంతరం శ్రీరంగాపురం పట్టణంలో గల సయ్యద్ వాయిద్దీన్ రైస్ మిల్ నందు ఉదయం 11 గంటల సమయంలో ముఖ్య కార్యకర్తలసమావేశం ఉంటుంది అని,ఎమ్మెల్యే కార్యకర్తలతో ముఖాముఖి మాట్లాడతారు కావున ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయగలరు అని వారు అన్నారు. ఈ సమీక్ష సమావేశ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, మండల కాంగ్రెస్ నాయకులు సయ్యద్ వాయిద్దీన్,శేరుపల్లి నాయకులు నాగరాజు సాగర్,వెంకటయ్య యాదవ్,నాగరాల శివయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరినీ సంక్షేమ పథకాలకు ఎంపిక చేయాలి

## అదనపు కలెక్టర్ బేన్ షా ఆలం



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరిని సంక్షేమ పథకాలకు ఎంపిక చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బెన్ శాలం తెలిపారు. శుక్రవారంరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించ నున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వేను శుక్రవారం అదనపు కలెక్టర్ బెన్ షాలం కోస్గి మండలం సర్జఖన్పేట,మక్తల్ మండలం దాసరి దొడ్డి గ్రామా ల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారుల ఎంపిక పారద ర్శకంగా జరగాలని అధికారు లకు సూచించారు.ఈ కార్యక్ర మంలో అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## బిసి పొలిటికల్ జెఏసి పెద్దమందడి మండల అధ్యక్షునిగా అన్నెల రమేష్ సాగర్



పెద్దమందడి మేజర్ న్యూస్ : బిసి పొలిటికల్ జెఏసి పెద్దమందడి మండల అధ్యక్షునిగా వెల్టూర్ గ్రామానికి చెందిన అన్నెల రమేష్ సాగర్ని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.శుక్రవారం కొత్తకోట మండలం వడ్డెవాట గ్రామంలోని రాచాల వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ సాగర్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానన్నారు. త్వరలో అన్ని గ్రామ కమిటీలు వేసి రాబోవు పంచాయతీ మరియు స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. నాపై నమ్మకముంచి మండల బాధ్యత అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్ కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, రాఘవేందర్ గౌడ్, దేవర శివ, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరటే ఎంతో అవసరం : షి టీమ్ పోలీసులు



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : బాలికలు,మహిళల ఆత్మరక్షణకు కరాటే ఎంతో ముఖ్యమని షి టీం పోలీసులు పేర్కొన్నారు. శుక్రవారం మినీ స్టేడియం గ్రౌండ్లో కరాటే నేర్చుకుంటున్న విద్యార్థులకు నారాయణపేట షీ టీం పోలీసులు ఆత్మరక్షణ గురించి, సైబర్ నేరాలు, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమతంగా ఉండాలనీ, శారీరక దారుఢ్యం, చదువుపై శ్రద్ధ, ఉన్నత ఉద్యోగాలు ఎలా సాధించాలి, క్రమశిక్షణ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి కరాటపై శ్రద్ధ వహించడం వల్ల శారీరక దారుఢ్యం తో పాటు మంచి క్రమశిక్షణ అలవడుతుందని, ఆపద సమయంలో అపరి చిత వ్యక్తుల నుండి ఎలా రక్షణ పొందావచ్చునో తెలి పారు. అలాగే చదువుపై శ్రద్ధ కనబరిచి బాగా చదువు కోవా లని చదువుతోపాటు కరాటే నేర్చుకోవడం వల్ల తమకు తాము రక్షించుకోవచ్చు అని తెలిపారు. శారీరకంగా దృఢం గా ఉన్నప్పుడు బాగా పని చేయగలుగుతామని తెలిపా రు. అలాగే కష్టపడి బాగా చది వి ఉన్నత ఉద్యోగాలు సాధిం చాలని తల్లిదండ్రులకు గురు వులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం పెరిగి నందున సైబర్ నేరగాళ్ల విపరీతంగా పెరిగిపోయారని ప్రతిరోజు ఏదో చేయుట సైబ ర్ నేరం జరుగుతుందని అలాంటి నేరాల పట్ల జాగ్రత్త గా ఉండాలని, సైబర్ నేరగా లు చూపి ఉచితలకు అత్యా శలకు గురికారాదని తెలిపా రు. ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# కొత్త రేషన్ కార్డు జారీకి కుల గణనతో లింకు పెట్టొద్దు

## - బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్



మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ : కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం కుల గణన సర్వే లింకు పెట్టాలని చూడడం పలు అనుమానాలకు తావిస్తుందని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఏం.శ్రీనివాస్ సాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని తప్పు పట్టారు. ఇటీవల కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ,కులగణన 96% పూర్తయిందని చెప్పడం జరిగిందన్నారు కానీ క్షేత్రస్థాయిలో దాదాపు 80 శాతమే పూర్తయినట్లు తెలుస్తుంది. ఉపాధి, ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలు, మరియు చాలామంది ప్రజలు ఈ సర్వేలో పాల్గొనలేరు మరి అలాంటప్పుడు పూర్తిగా సర్వే కానప్పుడు రేషన్ కార్డుల జారీకి ఎలా లింకు పెడతారని, కొత్త రేషన్ కార్డు జారీలో కోతలు పెట్టేందుకే ప్రభుత్వం ముందుకు వెళుతున్నట్లు కనిపిస్తుందని దరఖాస్తు విధానం తీసేసి కుల గణన వివరాలకు లింకు పెట్టడం వల్ల అనుమానాలకు తావిస్తుందన్నారు. ప్రభుత్వం తమ వద్ద ఉన్న వివరాల ఆధారంగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని చూస్తే, సర్వేలో ఒకవేళ తప్పులు దొర్లితే అర్హులైన వారికి రేషన్ కార్డులు వచ్చే అవకాశం పోతుందని శ్రీనివాస్ సాగర్ అన్నారు. రేషన్ కార్డులు లేక చాలా సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేయకుండా కొత్త కార్డులు వెంటనే జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి ఇప్పటివరకు అనుసరించిన దరఖాస్తు విధానం ద్వారా ముందుకు వెళ్లాలని ఆయన కోరారు.

# మన ఊరు మనం బాగు చేసుకుందాం అంటూ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న వార్డు పర్యటన



ఐజ మేజర్ న్యూస్ : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం పరిధిలో 14 వ వార్డు కొత్తపేట, ఉప్పలదొడ్డి పేట, మరియు 18 వ వార్డు నీలకంటేశ్వర దేవాలయం, బలిజపేట తదితర ఏరియాలలో శుక్రవారం ఉదయం ఆరు గంటలకు మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ వార్డులలోని ప్రజలను పారిశుద్యం, మంచి నీటి సరఫరా, వీధిలైట్లు, డ్రైనేజి సమస్య లను గురించి ప్రత్యేకంగా ఆరా తీసిన అనంతరం 18 వ వార్డు లోని కమ్యూనిటీ హాల్ మరియు బస్తి దవాఖాన లను పరిశీలించారు. పలు ఏరియాలలో సిబ్బందిచె బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఉప్పల్ దొడ్డి ఏరియా నుండి యస్సీ కాలనీ వరకు డ్రైనేజి నిర్మాణం లేక మురుగునీరు తో పాటు వర్షాలు కురిసినపుడు వర్షపు నీరు గుంతలలో నిలిచి వార్డు ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని మున్సిపల్ కౌన్సిల్ సమావేశం లో డ్రైనేజి నిర్మాణం కు నిధులు కేటాయించి స్థల సేకరణ విషయంలో జాప్యం జరుగుతోందని చైర్మన్ అన్నారు. వీరభద్ర దేవాలయం వెనుక కరెన్స్ ఇంటి లైన్ లో విద్యుత్ స్థంభం వేయించాలని కోరగా మన మున్సిపల్ పరిధిలో లేదని, అయిననూ కరెంట్ ఇంజనీర్ తో మాట్లాడి త్వరలోనే స్థంభం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యటన నడుస్తుండగా మాజీ సర్పంచ్ ఉండేకారి నాగవేనమ్మ ను వారి భర్త ఎల్ఐసి మల్లయ్య ను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారు వార్డు పర్యటన పై చైర్మన్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఇంతవరకు ఎవరు ఇలా చేయలేదని రైతుకు పాలనా ఇస్తే ఎలా ఉంటుందో చేసి చూయించారని అన్నారు. మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన నాటి నుండి అలుపెరుగకుండా నిరంతరం ప్రజలలో ఉంటూ వారి దగ్గరికే వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని గతంలో ఎవ్వరు కూడా ఇలా వార్డు పర్యటనలు చేయలేదని గెలిచిన తర్వాత జనంలోకి వచ్చే నాయకులే ప్రస్తుత కాలంలో లేరని వార్డు ప్రజలు చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీ రంగన్న , వాటర్ లైన్ మెన్ శ్రీ నర్సింహులు , వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు,జవాన్లు, ఎలక్ట్రీషియన్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాతా, శిశు మరణాలను తగ్గించాలి : అర్మాన్ సంస్థ శిక్షకులు డాక్టర్ స్రవంతి



నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్న్యూస్: నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ వైద్య మరియు ఆరోగ్య శాఖ సంయుక్తంగా మాత శిశు మరణాలు తగ్గించాలనే ప్రధాన లక్ష్యంతో జిల్లాలోని ఎ.ఎన్.ఎం.లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్మాన్ సంస్థ శిక్షకులు డాక్టర్ స్రవంతి అధిక ప్రమాద గర్భవతులను, నమోదు చేసుకున్న వెంటనే ఏ విధంగా గుర్తించాలి, లక్షణాలు, తీసుకునే తక్షణ చర్యలు, ప్రాథమిక చికిత్స, ప్రోటోకాల్స్,ఫాలో అప్స్ గురించి తెలియజేశారు. గర్భవతులను నమోదు చేసుకున్న వెంటనే చేయవలసిన భౌతిక పరీక్షలు, రక్త ,మూత్ర పరీక్షలు, రక్తపోటు, మధుమేహం పరీక్షల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. శిక్షకులు డాక్టర్ సంతోష్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలకు ఏ. న్.ఎం.లకు ఈ విషయాలపై సంపూర్ణ అవగాహన కలిగి, క్షేత్రస్థాయిలో అమలుపరిచినప్పుడు మాత ,శిశు మరణాలు తగ్గించగలం అని తెలియజేశారు. మరియు ఎల్. ఎం. ఎస్. ఆప్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీ.ఎం.ఎచ్.ఒ. డాక్టర్ వెంకట దాస్, డాక్టర్ భీమా నాయక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ రవికుమార్, పి. హెచ్.ఎన్.మంగమ్మ, %వీూఇజూ% కొ్ట్ర నిరంజన్ రాజేష్, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏ. ఎన్.ఏం లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

## - గ్రామ, మున్సిపల్ వార్డుల కమిటీలను నియమించిన జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ళు నిర్మించుకునేందుకు రూ 5.00 లక్షల ఆర్థిక సహాయం అందించే ఇందిరమ్మ పథకంలో ఏ ఒక్క అర్హత లేని వారికి కాకుండా అర్హత ఉన్న లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేసేందుకు ఈ గ్రామ కమిటీలు, మున్సిపల్ వార్డు కమిటీకి కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. గ్రామ కమిటీలో చైర్మన్ గా గ్రామ సర్పంచ్ లేదా స్పెషల్ ఆఫీసర్ వ్యవహరిస్తారని, ఇద్దరు మహిళా సంఘాల సభ్యులు, ముగ్గురు గ్రామ ప్రజలు అందులో ఒకరు బి.సి. మరో వ్యక్తి ఎస్సి లేదా ఎస్టి నుండి సభ్యులుగా ఉంటారు. పంచాయతీ సెక్రటరీ కన్వీనర్ గా ఉంటారు. మున్సిపల్ వార్డుల్లో అయితే కౌన్సిలర్ లేదా స్పెషల్ ఆఫీసర్ చైర్మన్ గా ఉండి ఇద్దరు మహిళా సంఘాల సభ్యులు, ముగ్గురు వార్డు ప్రజలు అందులో ఒకరు బి.సి. ఇంకొకరు ఎస్సి లేదా ఎస్టి కేటగిరి నుండి సభ్యులు గా ఉంటారు. వార్డు ఆఫీసర్ కన్వీనర్ గా ఉండే ఈ కమిటీలను అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల నుండి ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్ల నుండి జాబితా తెప్పించుకొని జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదంతో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులకు కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. గ్రామ కమిటీలు అర్హులైన లబ్ధిదారులతో జాబితాను తీర్మానం చేసి ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లకు పంపించాల్సి ఉంటుంది. ఈ కమిటీలు జనవరి 21 నుండి 24 వరకు అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల తుది జాబితా రూపొందిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## గుడిబండ మినిగోని పలి గ్రామంలో ముమ్మరంగా అధికారుల ఇంటింటి రైతు భరోసా.రేషన్ కార్డు సర్వే





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని శుక్రవారం నాడు. మినుగోనపల్లి. మరియు గుడిబండ గ్రామంలో. ముమ్మరంగా.మండల అధికారులు. గ్రామాల్లో సర్వేలో భాగంగా రైతు భరోసా. మరియు రేషన్ కార్డుల. సర్వేలు.ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు కూడా రేషన్ కార్డు లేని వాళ్లకు రేషన్ కార్డు. వివరాలు రైతు భరోసా విశాలపై అవగాహన కల్పిస్తూ సర్వేలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో. ఎంపీడీఓ, శ్రీనివాసరావు. ఆర్ఐ శరత్. అంగన్వాడి సూపెర్వైజర్, అగ్రికల్చర్ ఏఈఓ., పంచాయతీ సెక్రెటరీ.సింధు. గ్రామ కాంగ్రెస్ నాయకులు .శ్రీనివాసరాడ్డి అమరేశ్వర్ రెడ్డి. జైపాల్ రెడ్డి. శ్రీను .గ్రామ ప్రజలు. తదితరులు పాల్గొన్నారు.

## విరప్పయ దేవాలయం పునర్నిర్మాణం కోసం విరాళం అందజేసిన భక్తులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీ సద్గురు ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం నందు శివాలయం మరియు వీరప్పయ్య స్వామి గర్భగుడి శిఖరముల పునర్నిర్మాణం. కొరకు కీర్తిశేషులు లింగైక్య మడపతి లింగయ్య స్వామి జ్ఞాపకార్థం తమ వంతు విరాళంగా. 22,221/- రూపాయలు ఇరవై రెండు వేల రెండు వందల ఇరవై ఒక్క రూపాయలు విరాళం ఇచ్చిన ధర్మపత్ని ఎం. బసిలింగమ్మ కుమారుడు ఎం.నాగరాజు. ఆలయ. పూజారి ధర్మపత్ని ఎం.కల్పన తో కలిసి దేవాలయ కమిటీ వారికి అందజేశారు . ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బీసు నర్సింహారెడ్డి పాలకమండలి సభ్యులు వారికి వారి కుటుంబ సభ్యులకు సద్గురు ఈశ్వర వీరప్పయ్య స్వామి కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు.

## రైతు వేదికల నియోగంపై సర్వే



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శాఖ హైదరాబాద్,సిజిజి(సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్)కి చెందిన చంద్రమోహన్,శుక్రవారం నవాబుపేట్ మండల పరిధిలోని లింగంపల్లి రైతు వేదికకు సర్వేకి రావడం జరిగింది.లింగంపల్లి గ్రామంలో దాదాపు 20మంది రైతులతో సర్వే చేయడం జరిగింది.రైతు వేదికలు నిర్మించడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందా.రైతులకు వ్యవసాయశాఖ అధికారులు అందుభాటులో వున్నారా,రైతు వేదికల ద్వారా రైతులకు ఇంకా ఎలాంటి ఉపయోగలు కావాలి,కొన్ని రైతు వేదికల దగ్గర ఇంకా టెక్నాలజీ అందుబాటులో లేదు,రైతులకు మట్టి పరీక్ష యంత్రాలు లేవు.రైతులకు యంత్రికరణ అందుభాటులో ఉంచాలి,వంటి దాదాపు 60ప్రశ్నలతో రైతులకు సర్వే చెప్పట్టడం జరిగింది.ఈకార్యక్రమంలో మాజీ యంపిపి శ్రీనివాస్ రైతులు ముత్యాల,చంద్ర శేఖర్ రెడ్డి,కమ్మరి బాలకిష్టయ్య,పద్మనాభ రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి,కావాలి మాసయ్య,మన్నేశ్రీను,జంగయ్య,కొంగళ రాములుతదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శుక్రవారం శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబలాపురం తండా, నాగరాల మూడవ సెంటర్, నాగరాల రెండవ సెంటర్ ,నగరాల మొదటి సెంటర్ ల నందు మండల కాంగ్రెస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పంపించిన క్యాలెండర్లు మరియు గ్రీటింగ్ కార్డులను ప్రతి గడపకు తిరుగుతూ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరంగాపూర్ మండలం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు మరియు మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, మండల కాంగ్రెస్ నాయకులు సయ్యద్ వాయిద్దీన్, శేరుపల్లె నాగరాజు సాగర్, వెంకటయ్య యాదవ్, నాగరాల శివన్న మరియు పెబ్బేరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెంకటేష్ నాయక్, నాగరాల శంకర్ యాదవ్,చందు, మరియు అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాగుకు యోగ్యం కానీ భూముల పరిశీలన..



**కోస్గి మేజర్ న్యూస్:** రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా మండలంలో సాగుకు యోగ్యం కానీ భూములను జిల్లా అధికారులు పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు.శుక్రవారం మండలంలోని నాచారం,ఈజీపూర్,సర్జఖాన్ పేట్ గ్రామాలలో రైతు భరోసా పథకం లో భాగంగా వ్యవసాయ యోగ్యం కాని భూముల సర్వే నంబర్స్ ను జిల్లా అదనపు కలెక్టర్ బెన్ష లోమ్,ఆర్డీఓ రామచంద్ర రావు లు పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన గైడ్ లైన్స్ ప్రకారం గ్రామ ప్రజలకి,రైతులకు సాగుకు యోగ్యం కానీ భూముల కు రైతు భరోసా అందించబడదని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్,తహశీల్దార్ బక్క శ్రీనివాసులు,ఆర్ ఐ సుభాష్,ఏఈఓలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిసి పొలిటికల్ జెఎసి పెద్దమందడి మండల అధ్యక్షునిగా అన్నెల రమేష్ సాగర్



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** బిసి పొలిటికల్ జెఎసి పెద్దమందడి మండల అధ్యక్షునిగా వెల్టూర్ గ్రామానికి చెందిన అన్నెల రమేష్ సాగర్‌ని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.శుక్రవారం కొత్తకోట మండలం వడ్డెవాట గ్రామంలోని రాచాల వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ సాగర్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానన్నారు. త్వరలో అన్ని గ్రామ కమిటీలు వేసి రాబోవు పంచాయతీ మరియు స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. నాపై నమ్మకముంచి మండల బాధ్యత అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్ కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, రాఘవేందర్ గౌడ్, దేవర శివ, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ చేసిన డిఇఓ



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని చేతుల మీదుగా క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ టిఎస్టియు ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి గారు మాట్లాడుతూ ,మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను ముందంజలో ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు .విద్యార్థులు కూడా ప్రత్యేక తరగతులు ప్రత్యేక పరీక్షలు శ్రద్ధగా రాసి మంచి ప్రావీణ్యం పొందాలని అదేవిధంగా తల్లిదండ్రులను కూడా వారి పిల్లలు పాఠశాలకు ఈ మూడు నెలలు సక్రమంగా హాజరై 10వ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని కోరారు ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లో నాణ్యమైన విద్య ,నాణ్యమైన భోజనం పిల్లలకు అందించాలని ఉపాధ్యాయులను కోరారు. ఇట్టి కార్యక్రమం లో టీఎస్ టి యు జిల్లా అధ్యక్షులు %=%.రమేష్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం మల్లికార్జున , జిల్లా గౌరవ అధ్యక్షులు ఈ మురళీధర్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ నాగరాజు , జిల్లా ఉపాధ్యక్షులు ఇమాన్యుల్ , జిల్లా సహాయ కార్యదర్శి రంగరాజు మధుసూదన్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి %దీ%. మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న మల్దకల్ జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో 1975/76 టెన్త్ బ్యాచ్ చదివిన వారు ఈనెల 19న ఆదివారం గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ జరుపుకొనుచున్నారు ,ఈ కార్యక్రమంలో భాగంగా 6 మంది పూర్వ అధ్యాపకులు మరియు ఉన్నవారిలో 22 మంది స్టూడెంట్స్ అందరూ కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకుంటున్నట్లు, ఇందులో భాగంగా జిల్లా పరిషత్ హైస్కూల్ కు వారంతా కలిసి రూ. 1,50,000 రూపాయలు సైన్స్ ల్యాబ్ గురించి ఇస్తున్నట్లు నిర్వాహకులు పటేల్ జనార్దన్ రెడ్డి, మనసాని నాగరాజు, కొంకతి సురేందర్ తెలియచేశారు.

## నూతన తహశీల్దార్ కు సన్మానం



**కృష్ణ మేజర్ న్యూస్ :** బదిలీ పై వచ్చిన మండల నూతన తహశీల్దార్ బి.వెంకటేష్ ను తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ పూలమాలతో సన్మానించారు. ఆనంతరం తహశీల్దార్ కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల, ప్రజల సమస్యల పరిష్కారానికై, మండల అభివృద్ధికి కృషి చేయాలని తహశీల్దార్ ను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప, ప్రధాన కార్యదర్శి దండు రాఘవేంద్ర,జెగ్గిలి ఉసెనప్ప, శక్తి సింగ్, బి.శంక్రప్ప, తిమ్మప్ప, ఉప్పరి తిప్పన్న,బీజేవైఎం నాయకులు సచిన్ బట్, శివ,జనార్దన్ గౌడ్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఉలువల దయాకర్ రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల తహసీల్దార్ గా ఉలువల దయాకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇంతకు ముందు కృష్ణ మండలం తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా శుక్రవారం దామరగిద్ద మండల తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. అయితే ఇంతకు ముందు దామరగిద్ద మండల తహసీల్దార్ గా పనిచేసిన జయరాములు కొత్త పల్లి మండల కేంద్ర తహశీల్దార్ గా బదిలీ అయ్యారు.

## మక్తల్ నాట్య మాయూరితో స్వర్ణ గిరి వైకుంఠ ఏకాదశి ఉత్సవాల నృత్య నీరాజనం



**మక్తల్ మేజర్ న్యూస్:** స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం మానేపల్లి హిల్స్ భువనగిరి లో కలియుగ ప్రత్యక్ష దైవమైన వైకుంఠ నాథుని సన్నిధిలో మక్తల్ కు సంబంధించిన ఆద్య నృత్య కళార్పణ అకాడమీ గురువులైనటువంటి జోషి హారతి గోపాలచార్య శిష్యురాలుతో వైకుంఠనాతుని నృత్య నీరాజనంలో మక్తల్ మండలం పరిధిలోని మాధ్వార్ గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కూతురు అక్షిత రెడ్డి ఆమె నృత్య ప్రదర్శనతో అందరిని ఆకట్టుకోవడం జరిగింది.

# ఉదయం 11 అయినా విధులకు రాని ఎంపీడీవో సిబ్బంది





**మల్దకల్ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో సిబ్బంది ఉదయం 11 గంటలకు అయినా విధులకు రాలేదని ఎంపీడీవో అంజయ్య రెడ్డి అన్నారు. ఎంపీడీవో అంజయ్య రెడ్డి ఉదయం 9:30 కు ఆఫీసుకు వస్తే ఆఫీసులో మాత్రం కాలి కుర్చీలతో దర్శనమిస్తున్నావని ఎంపీడీవో అంజయ్య రెడ్డి సూర్య దినపత్రికకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీడీవో సిబ్బంది సూపర్డెంట్ పెద్ద నరసన్న, జూనియర్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి, టైపిస్టు రెహమాన్ వీళ్ళు మాత్రం ప్రతిరోజు విధులకు ఆలస్యంగా వస్తున్నారని ఆయన తెలిపారు. విధులకు సమయం పాటించాలని లేనిపక్షంలో విధులకు ఆలస్యంగా వస్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన అన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను అధ్యాపకులుగా పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ ప్రకటనలో తెలిపారు. హిస్టరీ, పొలిటికల్ సైన్స్, జువాలజీ విభాగాలు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు పీజీలో కనీసం55శాతం మార్కులు అలాగే ఎస్సీ ఎస్టీలు 50% మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. పీహెచ్డీ, నెట్, సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఈ నెల 21వ తేదీ వరకు ఆయా సబ్జెక్టులకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## వట్టెం జవహర్ నవోదయ పాఠశాలను సందర్శించిన డీఈవో రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శుక్రవారం వట్టెం జవహర్ నవోదయ విద్యాలయాన్ని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ సందర్శించారు. నవోదయ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజన వసతి, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో అమలవుతున్న పాఠ్యాంశాల వివరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నవోదయ పాఠశాలలోని డైనింగ్, కిచెన్, లైబ్రరీ, స్టోర్ రూమ్ తరగతి గదులను డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించారు. స్టోర్‌రూమ్‌లో భద్రపరిచిన బియ్యం నిల్వలు, కూరగాయలు సరుకులను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థుల ప్రమాణాలను బోధనా పద్ధతులను పరీక్షించారు. పాఠశాలలో ఖాళీలు తదితర వివరాలను ప్రిన్సిపాల్ తో అడిగి తెలుసుకున్నారు.

## డ్రైనేజీ పనులను నాణ్యతగా చేపట్టండి - ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** డ్రైనేజీ నిర్మాణం పనులను నాణ్యతగా చేపట్టి పది కలలా పాటు ప్రజలకు ఉపయోగపడే విధం గా పనులు చేయాలని ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి పిలుపునిచ్చారు. ఖిల్లా గణపురం మండలం షాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు 10 లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజ్ నిర్మాణం పనులను గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలను బలోపేతం చేసేందుకు అండర్ డ్రైనేజ్ నిర్మాణాలు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని దీంతో గ్రామాలు సైతం పరిశుభ్రమవుతాయని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటయ్య, వెంకట్రావు, నాయకులు సాయిచరణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్,ప్రకాష్, రవి నాయక్, భాషా నాయక్, మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఈ నెల 26 లోపు కొత్త రేషన్ కార్డుల మంజూరు
- త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు బరోసా పథకాలు అమలు - మంత్రి జూపల్లి కృష్ణారావు





**చిన్నంబావి మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు ఈరోజు చిన్నంబావి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పక్షాన మరియు పేద ప్రజల, సామాన్యుల పక్షాన ఉండి ప్రజాస్వామ్యయుత పాలనను అందిస్తుందని తెలియజేశారు కానీ ప్రతిపక్ష హోదాలో ఉండి నిర్మాణ పరమైన సూచనలు సలహాలు ఇవ్వవలసింది పోయి అడ్డగోలు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని. కానీ వారి మాటలను ప్రజలు పట్టించుకునే పరిస్థితిలో లేరని వారన్నారు, ఈ ప్రజా ప్రభుత్వం రైతుల కోసం ఇప్పటికే ఇరవై రెండు వేల కోట్ల రుణమాఫీ చేసిందని మిగతా రైతులకు కూడా ఎవరైతే రెండు లక్షల వరకు రుణం తీసుకొని చిన్న చిన్న పొరపాట్లవల్ల ఆగిపోయాయో వారిరుణాలను కూడా త్వరలోనే మాఫీ చేస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అంతేకాకుండా ఈనెల 26వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డుల జారీ, మరియు ఇందిరమ్మ ఇండ్లు, మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా లాంటి పథకాలు కూడా అమలు చేయబోతున్నామని ఈ ప్రభుత్వ పథకాల అమలులోఎలాంటి అవినీతికి తావు లేకుండా గ్రామ సభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని వారు తెలియజేశారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కూడా రైతులకు మరియు పేదల పక్షాన నిలబడే ప్రభుత్వమన్నారు కార్యకర్తలను ఉద్దేశించి ఓటుకోసం ప్రతి ఇంటికి కార్యకర్తలు ఎలా తిరిగారో అదేవిధంగా ప్రజల సమస్యలు తీర్చేందునకు వారి దగ్గరికి వెళ్లి తెలుసుకోవాలన్నారు ప్రభుత్వం ఇచ్చే పథకాలు అర్హులకు అందేలా చేయవలసిన బాధ్యత కార్యకర్తలకు ఉందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ భూమి ఒక్క సెంటు కూడా వేరొకిరి రిజిస్ట్రేషన్ కాకూడదని అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువనాయకులు కొత్త కళ్యాణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ బగ్గరి నరసింహ రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావు,మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, సురేందర్ సింగ్ రంజిత్ కుమార్ సీనియర్ నాయకులు చిదంబర్ రెడ్డి అధికారులు మరియు మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యువ నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసుల విధులు మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి : డీజీపీ డా. జితేందర్




**మహబూబ్‌నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** డీజీపీ డా. జితేందర్, మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాలా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమీక్షా సమావేశం నందు నేరాల నివారణ, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజాసేవల పరంగా పోలీసుల విధులు మరింత మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలిపారు. మహబూబ్ నగర్ పోలీసు ప్రధాన కార్యాలయం నందు కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభించారు. కంట్రోల్ రూమ్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించేనట్లు ఇది జిల్లాలో నేరాల పర్యవేక్షణ, అత్యవసర సమయాల్లో వేగవంతమైన స్పందనకు నువ్వు పడుతుందని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా సీసీటీవీ ఫుటేజ్, కమ్యూనికేషన్ వ్యవస్థలు, మరియు ఇతర సాంకేతిక పరికరాలు పర్యవేక్షించబడతాయి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు సహకరించిన వారిని మెమోంటోలతో సత్కరించారు. మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాల పోలీసు యంత్రాంగంపై సమీక్ష పై సమావేశం నిర్వహించారు. నారాయణపేట ఎస్.పీ యోగేష్ గౌతం, నారాయణపేట జిల్లాలో నేరాల స్థితిగతులు, పరిష్కారంగా చేపట్టిన చర్యలు, మరియు ప్రజలకు అందించిన సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మహబూబ్ నగర్ ఎస్.పీ డి.జానకి, మహబూబ్ నగర్ జిల్లాలో శాంతి భద్రతల నిర్వహణ, ప్రాధాన్యమైన కేసులు, నేరాల పరిశీలన అంశాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ ప్రజెంటేషన్లలో జిల్లాలలో ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలు, పోలీసు బలగాల ప్రదర్శించిన ప్రతిభలను ప్రస్తావించారు. మహబూబ్ నగర్ మరియు నారాయణపేట జిల్లాల నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మల్టీ జోన్-2 ఐజి సత్యనారాయణ, జోగులాంబ జోన్-7 డి ఐ.జి ఎల్.ఎస్.చౌహాన్, మహబూబ్ నగర్ జిల్లా నుండి అదనపు ఎస్పీ రాములు, ఏ.ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, నారాయణపేట జిల్లా నుండి అడిషనల్ ఎస్.పీ ఎం.డి రియాజ్ హుల్ హక్, డిఎస్పీ ఎన్ లింగయ్య,డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, డి సి ఆర్ బి డి.ఎస్.పి రమణా రెడ్డి, వర్టికల్ డి.ఎస్.పి సుదర్శన్, డిటిసి డి.ఎస్.పి గిరిబాబు, సైబర్ క్రైమ్ డి.ఎస్.పి సుదర్శన్ రెడ్డి, సీఐ, ఎస్ ఐ, సిఐ లు శివ శంకర్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, దస్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.25,62,300



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం హుండీని శుక్రవారం లెక్కించగా హుండీ ఆదాయం రూ.25,62,300 లభించిందని దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహల్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు.గత ఏడాది రూ.24,07,139 కాగా ఏడాది అధికంగా రూ.1,55,171 ఆదాయం లభించినట్లు తెలిపారు. అలాగే చింతల ముని దేవాలయం హుండీ లెక్కించగా రూ.1,32,406 రాగా గత ఏడాది రూ.1,08,406 తో ఈసారి రూ.23,556 ఆదాయం లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ పర్యవేక్షణలో జరగగా పలువురు భక్తులు పాల్గొని లెక్కించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీతారాంరెడ్డి, రామచంద్ర రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నారాయణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757